


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 353, పేజీలు - 08

శనివారం, మే 17, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## నకిలీ దందా చేసే వాళ్లపై పీడీ యాక్ట్ పెట్టండి

**- వ్యవసాయ శాఖపై**

**రేవంత్ రెడ్డి సమీక్ష**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వర్షాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సచివాలయంలో రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

2లో..

## ఫ్యూచర్ సిటీలో విద్యుత్ లైన్లు అన్ని

# భూగర్భంలోనే

### - సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- భవిష్యత్ విద్యుత్ అవసరాలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ తీగలు, టవర్లు లేకుండా భూగర్భ వ్యవస్థ ఏర్పాటుకు ఆదేశం
- హైదరాబాద్‌ను డేటా సెంటర్ల హబ్‌గా మార్చే ప్రణాళిక, నిరంతర విద్యుత్ సరఫరా కీలకం
- రానున్న మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని అంచనా
- ఓఆర్ఆర్ వెంబడి సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన
- ఈ ఏడాది ఇప్పటికే 17,162 మెగావాట్లకు చేరిన రాష్ట్ర విద్యుత్ డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఫ్యూచర్ సిటీలో విద్యుత్ సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని చెప్పుకొచ్చారు. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి అని సీఎం రేంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**విద్యుత్ అవసరాలకు అనుగుణంగా రోడ్ మ్యాప్**

గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని

2లో..

## ప్రపంచ ఉగ్రవాదికి పాక్ రూ.14 కోట్ల పరిహారం

**- పాక్ ను ఎండగట్టిన రాజ్‌నాథ్ సింగ్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గాం తీవ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. అయితే ఇందులో 14 మంది కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన మోస్ట్ వాంటెడ్ తీవ్రవాది మసూద్ అజహర్ కు పాకిస్తాన్ ప్రభుత్వం 14 కోట్ల పరిహారం ప్రకటించింది. ఈ సాయం త్వరలోనే ఆయనకు అందించబోతున్నారు. దీంతో ఈ వ్యవహారం అంతర్జాతీయంగా పాకిస్తాన్ మెడకు చుట్టుకునేలా ఉంది. పాకిస్తాన్ నిర్ణయంపై భారత్ తీవ్రంగా స్పందించింది. భారత్ లో పార్లమెంట్ పై దాడి సహా పలు కేసుల్లో ప్రధాన సూత్రధారిగా ఉన్న మోస్ట్ వాంటెడ్ తీవ్రవాది మసూద్ అజహర్ కు రూ.14 కోట్ల పరిహారం అందించాలన్న పాకిస్తాన్ నిర్ణయంపై రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పందించారు.

2లో..

## కొండా సురేఖకు అభినందనలు తెలిపిన కేటీఆర్



- ఫైళ్ల క్లియరెన్స్ కు మంత్రులు కమీషన్లు తీసుకుంటారన్న కొండా సురేఖ
- కాంగ్రెస్ సర్కారు కమీషన్ సర్కారుగా మారిందన్న కేటీఆర్
- ఆ మంత్రులు పేర్లు బయటపెట్టాలంటూ డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మంత్రులు కమీషన్లు తీసుకోకుండా ఏ పనీ చేయడం లేదంటూ మంత్రి కొండా సురేఖ చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో, కనీసం ఇప్పటికైనా

2లో..

## ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

- అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ
- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి




అనంతపురం (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న

2లో..

## పుకార్లకు చెక్ పెట్టిన కేటీఆర్

**- ఏకంగా హరీష్‌రావు ఇంటికెళ్లి చర్చలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చొంది. అప్పటి వరకు యాక్టివ్ పాలిటిక్స్ చేసిన కేసీఆర్ ఒక్కసారిగా ఇన్‌యాక్టివ్ అయిపోయారు. అప్పుడప్పుడు నేతలను కలవడం తప్పే పెద్దగా రాజకీయాలపై స్పందించడం లేదు. మొత్తం రాజకీయాన్ని ముగ్గురే నడిపిస్తున్నారు. కేటీఆర్, హరీష్‌రావు, కవిత ద్వారానే అన్నింటినీ చక్కబెడుతున్నారు. ఏడాదిన్నర వరకు ఇది సమక్రమంగా సాగినప్పటికీ ఈ మధ్య కాలంలో మాత్రం పుకార్లు మొదలయ్యాయి. పార్టీలో ఇంటర్నల్‌గా

2లో..

## ఆ పేరు వింటే రోషం, ఆవేశం పొంగుకొస్తుంది

- విజయవాడలో తిరంగా ర్యాలీ
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




**విజయవాడ (ప్రశ్న న్యూస్)** పాకిస్తాన్ పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు, ఆ పార్టీ రాజమండ్రి లోక్ సభ సభ్యురాలు పురంధేశ్వరి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఈ మూడు పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు దీనికి హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబట్టుకుని సైనికులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. వందే మాతరం అంటూ నినదించారు. భారత ఆర్మీ పరాక్రమానికి గుర్తుగా 175 నియోజకవర్గాల్లో తిరంగా ర్యాలీని చేపట్టామని అన్నారు. 18వ తేదీ వరకు ఈ తిరంగ యాత్రలు కొనసాగుతాయని వివరించారు. ప్రజలందరూ ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత్ ఎప్పుడు కూడా వేరే దేశంపై యుద్ధానికి పోలేదని, ఉగ్రవాదంపై మాత్రమే నిరంతరాయంగా

2లో..

## ఆపరేషన్ సింధూర్ కు తాత్కాలిక బ్రేక్ మాత్రమే

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలనం**

- ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు తగిన గుణపాఠం
- దాదాపు వంద మంది ఉగ్రవాదుల అంతం
- నేడు ప్రపంచం భారత్ వైపు చూస్తోందని వ్యాఖ్య
- రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదని, ఉగ్రవాదుల పైనే తమ పోరాటమని, పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. భారతదేశం చేస్తున్న పోరాటం పాకిస్తాన్ ఆర్మీ పైన కాదని ఉగ్రవాదులపైనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు

2లో..

## ఫైళ్ల క్లియరెన్స్ కు మంత్రులు డబ్బు తీసుకుంటారు



**- కొండా సురేఖ వ్యాఖ్యలతో దుమారం**

- వరంగల్‌లో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ శంకుస్థాపనలో ఈ వ్యాఖ్యలు
- డబ్బుకు బదులు సామాజిక సేవ చేయాలని కంపెనీలకు సూచించానన్న మంత్రి
- రూ.4.5 కోట్లతో కాలేజీ భవన నిర్మాణానికి కంపెనీ ముందుకు వచ్చిందన్న సురేఖ
- గత బీఆర్ఎస్ మంత్రుల గురించేనని సురేఖ వివరణ
- తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపణ

వరంగల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఫైళ్ల క్లియరెన్స్ కోసం మంత్రులు డబ్బులు తీసుకుంటారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. గురువారం వరంగల్‌లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

2లో..

## ఇల్లు లేని నిరుపేదలకు గుడ్ న్యూస్

**- మరో నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇల్లు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'ధరణి పోర్టల్ వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల తొందరపాటు వల్ల వారి ప్రమేయం లేకుండానే రైతులు శిక్షను అనుభవించారని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ ఆసిఫాబాద్ జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో కలిసి భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. భూభారతి చట్టం అమలులో భాగంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

**భూ సమస్యలను పరిష్కరిస్తాం**

'భూభారతి నాలుగు పైలట్ మండలాల్లో 13వేల దరఖాస్తులు వచ్చాయని వీలైనంతవరకూ ఈనెల 30వ తేదీలోగా పరిష్కరించవలసిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల

2లో..

# నకిలీ దందా చేసే వాళ్లపై పీడీ యాక్ట్ పెట్టండి

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాలపై అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్లా టాస్క్ ఫోర్స్ నిఘా ఉంచాలని రేవంత్ రెడ్డి చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం హెచ్చరించారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలు ఉన్నాయి ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలని అన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ఆయనకు వివరించారు. ఈ సీజన్ లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్ లో అందుబాటు ఉన్నాయని వివరించారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈ సారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలని సూచించారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులకు ఆయన కోరారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్ ను పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఫ్యూచర్ సీటీలో విద్యుత్ లైన్లు అన్ని భూగర్భంలోనే

దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

### ఈ ఏడాది పెరిగిన విద్యుత్ డిమాండ్ 9.8శాతం

రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

### క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలి

'ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 2025%–%26లో 18,138 మెగావాట్లు, 2034–35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని అన్నారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

### గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్

రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టుల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### - జీహెచ్‌ఎంసీ పరిధిలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు

'అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్‌ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని విద్యుత్తు శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సెక్రటేరియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని పుట్‌పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ప్రపంచ ఉగ్రవాదికి పాక్ రూ.14 కోట్లా పరిహారం

ఆపరేషన్ సింధూర్ సమయంలో తీవ్రంగా దెబ్బతిన్న తీవ్రవాద నెట్ వర్క్ ను తిరిగి నిర్మించుకునేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కాబట్టి ఇప్పటికే పాకిస్తాన్ కు ప్రకటించిన 7500 కోట్ల సాయంపై ప్రపంచ బ్యాంక్ పునరాలోచించుకోవాలని కోరారు. పాకిస్తాన్ లోని మురిద్కే, బహవల్పూర్‌లలో ఉన్న లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించిందని రాజ్ నాథ్ ఆరోపించారు. ప్రపంచ బ్యాంక్ నుండి వచ్చే బిలియన్ డాలర్లలో గణనీయమైన భాగం ఖచ్చితంగా ఈ ఉగ్రవాద మౌలిక సదుపాయాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించబడుతుందని తెలిపారు. దీనిని ప్రపంచ బ్యాంక్ ఉగ్రవాదనికి పరోక్ష నిధులుగా పరిగణించదా అని ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని ఐరాస మోస్ట్ వాంటెడ్ తీవ్రవాదిపై ఖర్చు చేయాలనుకుంటోందని రాజ్ నాథ్ సింగ్ గుర్తుచేశారు. కాబట్టి ప్రపంచ బ్యాంక్ వెంటనే పాకిస్తాన్ కు ఇవ్వదల్చుకున్న 140 మిలియన్ డాలర్ల సాయంపై పునరాలోచించుకోవాలని కోరారు.

# కొండా సురేఖకు అభినందనలు తెలిపిన కేటీఆర్

కొన్ని నిజాలు బయటపెట్టినందుకు కొండా సురేఖకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయిందని ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తన ట్వీట్‌లో పలు కీలక ఆరోపణలు చేశారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కమీషన్ సర్కార్'గా నడుస్తోందన్నది ఇప్పుడు బహిరంగ రహస్యమే. ఈ ప్రభుత్వంలో ఫైళ్లపై సంతకాలు పెట్టాలంటే మంత్రులు, వారి సహచర మంత్రులు ఏకంగా 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు" అని కేటీఆర్ ఆరోపించారు. ఇది అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. గతంలో సచివాలయంలో కొందరు కాంట్రాక్టర్లు ఇదే కమీషన్ల వ్యవహారంపై ధర్నా చేసిన ఘటనను కేటీఆర్ గుర్తుచేశారు. ఆ సంఘటనే ఈ ప్రభుత్వంలో మంత్రుల కమీషన్ల భాగోతాన్ని బహిర్గతం చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.

### - మంత్రుల పేర్లు బయటపెట్టాలి: సురేఖకు కేటీఆర్ సవాల్

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ ఒక విజ్ఞప్తి చేశారు. "కమీషన్లు తీసుకుంటున్న ఆ మంత్రుల వివరాలను, వారి పేర్లను ప్రజల ముందు బహిర్గతం చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. నిజాలు మాట్లాడినందుకు అభినందిస్తున్నానని, అయితే, ఆరోపణలకు మరింత బలం చేకూర్చేలా వివరాలు వెల్లడించాలని కోరారు. అంతేకాకుండా, ఇదే అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "మీ సొంత కేబినెట్ మంత్రి చేసిన ఈ తీవ్ర ఆరోపణలపై మీరు దర్యాప్తుకు ఆదేశించగలరా?" అని వారిని ప్రశ్నిస్తూ కేటీఆర్ తన ట్వీట్‌ను ముగించారు. ఈ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది" అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. "రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. "ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది" అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని గుర్తుచేశారు.

### - ప్రాజెక్టు వివరాలు - ఉపాధి అవకాశాలు

అనంతపురంలో రెన్యూ సంస్థ నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశలో రూ.7 వేల కోట్ల పెట్టుబడితో 587 మెగావాట్ల సౌర, 250 మెగావాట్ల పవన, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం మీద రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 1800 మెగావాట్ల సౌర, 1 గిగావాట్ పవన, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను వివిధ దశల్లో నెలకొల్పుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

### - తిరిగి వస్తున్న పరిశ్రమలు - ప్రభుత్వ లక్ష్యాలు

ఐదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగం పునరుజ్జీవనం పొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగి వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ వల్లే రెన్యూ వంటి సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి," అని పేర్కొన్నారు. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతోనే ఇటువంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ తయారయ్యే విద్యుత్ రాష్ట్రంతో పాటు దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని వివరించారు.

రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి, సీఎం చంద్రబాబు విజన్ తోడైందని, ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. స్థానిక రైతులు సహకరించాలని ఆయన కోరారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక రైతులకు ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు లభిస్తుందని, వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పుకార్లకు చెక్ పెట్టిన కేటీఆర్

ఏదో జరుగుతుందనే ప్రచారం జోరందుకుంది. అందుకు తగ్గట్టుగానే కొన్ని పరిణామాలు కూడా జరగడంతో నిప్పులేనిది పొగరాదు కదా అని అనుకున్నారు.అన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేటీఆర్ నేరుగా శుక్రవారం హరీష్‌రావు ఇంటికి వెళ్లి సమావేశమయ్యారు. హరీష్‌రావు తండ్రి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. తర్వాత ఇద్దరు వేరుగా సమావేశమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు గురించి మాట్లాడుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు సాగిందీ సమావేశం. కొందరు పార్టీ నేతలు వారితో ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొనలేదని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో పార్టీలో లుకలుక ఉన్నాయని పుకార్లకు అన్ని వైపుల నుంచి వస్తున్నాయి. మొన్న వరంగల్ సభ కోసం జరిగిన ప్రిపరేషన్‌లో హరీష్‌రావును పక్కన పెట్టారనే చర్చ మాత్రం పార్టీలోనే జరిగింది. నేరుగా ఎవరూ దీనిపై మాట్లాడకపోయినా గుసగుసలు మాత్రం గట్టిగానే వినిపిస్తున్నాయి. మరోవైపు కవిత కూడా తన కార్యక్రమాలు జాగృతి సమితి పేరుతో చేసుకుంటున్నారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో మార్గంలో వెళ్తుండటంతో కచ్చితంగా అనేక అనుమానాలు వస్తున్నాయి.

ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈ ఆరోపణలు ఎక్కువయ్యాయి. దీనిపై కవిత కూడా వాటికి ఆజ్యం పోసేలా మాట్లాడారు. ఇలాంటి పుకార్లకు పార్టీ అధినాయకత్వమే చెక్ పెట్టాలని అన్నారు. తామంతా కేసీఆర్ సైనికులం అని చెప్పుకొచ్చారు. కొన్ని రోజుల తర్వాత ప్రెస్‌మీట్ పెట్టిన హరీష్‌రావు కూడా అదే సమాధానం చెప్పారు. తామంతా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల కోసం పోరాడుతున్నామని అన్నారు. కేసీఆర్ ఏం చెబితే దాని కోసం పని చేస్తామని అన్నారు. కేటీఆర్‌కు నాయకత్వం అప్పగించినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన నాయకత్వంలో వర్క్ చేస్తామన్నారు.

హరీష్‌రావు, కవిత స్టేట్మెంట్స్ అలా ఇవ్వడమే కాకుండా కేటీఆర్ కూడా మరో అడుగు ముందుకేశారు. నేరుగా హరీష్‌రావు ఇంటికెళ్లి సమావేశమయ్యారు. పార్టీలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే దీనిపై దుష్ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇచ్చిన హామీలపై చర్చ జరగకుండా, మొన్న వరంగల్ సభ విజయవంతపై చర్చ జరగకుండా ఉండేందుకు ఇలాంటి ఎత్తులు వేస్తున్నారని అంటున్నారు. ఇప్పుడు కేటీఆర్, హరీష్‌రావు సమావేశంపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఎప్పుడూ లేనంత ప్రేమ ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తోంది. ప్లీనరీలో హరీష్‌రావు పక్కన పెట్టారని దాన్ని కవర్ చేసుకోవడానికే కేటీఆర్ వెళ్లాలన ఆరోపిస్తున్నారు. హరీష్‌రావు, కవిత వేర్వేరు పార్టీలు పెడతారనే ప్రచారంలో ఉన్నందునే సడెన్‌గా కేటీఆర్ చర్చలు జరిపారని అన్నారు. గతంలో ఫంక్షన్‌లు జరిగినా ఎలాంటి వేడుకలు జరిగినా కేటీఆర్ వెళ్లలేదని గుర్తు చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై వస్తున్న ఆరోపణలను తమకు అనుకూలంగా మార్చుకుంటోంది బీజేపీ. కచ్చితంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమీప భవిష్యత్‌లో కచ్చితంగా సీఎంగా కేసీఆర్ ప్రమాణం చేయబోతున్నారని అందుకు కాంగ్రెస్‌తో ఒప్పందం జరిగిందని ఆరోపిస్తోంది బీజేపీ.

# ఆ పేరు వింటే రోషం, ఆవేశం పొంగుకొస్తుంది

పోరాడిందని అన్నారు. ఉగ్రవాదం.. ఈ ప్రపంచం మొత్తాన్ని పట్టి పీడిస్తోందని, దీనిపై పోరాడే ఏకైక దేశం భారత్ ఒక్కటేనని అన్నారు. ఉగ్రవాదంపై పోరాడే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక్కడేనని స్పష్టం చేశారు. పహల్గామ్ పేరు వినగానే రోషం, ఉద్వేగం, కోపం, బాధ, ఆవేశం పొంగుకొస్తుందని చంద్రబాబు అన్నారు. ఆ విషాదం గుర్తుకొచ్చి రక్తం మరిగిపోతుందని చెప్పారు. భార్య ముందే భర్తను, కొడుకు ముందే తండ్రిని ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ చంపేశారని, ఇదెక్కడి న్యాయమని చంద్రబాబు ప్రశ్నించారు. ఇవన్నీ చూసిన తరువాతే ప్రధాని మోదీ ఆపరేషన్ సింధూర్కు శ్రీకారం చుట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ పతాకాన్ని చూడగానే అందరిలోనూ ఉత్సాహం ఉరకలు వేస్తుందని, అలాంటి జెండాకు రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య ఈ ప్రాంతానికి చెందినవాడే కావడం గర్వకారణమని అన్నారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో సరిహద్దుల్లో రాత్రి పగలు తేడా లేకుండా దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని చంద్రబాబు అన్నారు.

వాళ్లు పోరాడటం వల్లే తాము ఇక్కడ క్షేమంగా ఉండగలుగుతున్నామని చెప్పారు. దేశ బలం.. బలగం మొత్తం సైనికులేనని ప్రశంసించారు. దేశ త్రివిధ దళాల పరాక్రమం ఎలాంటిదో ప్రపంచం మొత్తం చూసిందని, దేశ విదేశాల్లో ఉండే శత్రువుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఎవరి జోలికి వెళ్లబోమని, ఉగ్రవాదులు తమ జోలికి వస్తే మాత్రం వారికి అదే చివరి రోజు అవుతుందని ఆపరేషన్ సింధూర్ రుజువు చేసిందని చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్ కు తాత్కాలిక బ్రేక్ మాత్రమే

తగిన గుణపాఠం నేర్పినట్లు కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దిక్కు తోచని పరిస్థితుల్లో పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తాత్కాలికంగానే ఆగినట్లు మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో కొత్త చరిత్రను లిఖించాయని అన్నారు. పాకిస్తాన్ ప్రేరిత తీవ్రవాదులు పహల్గాం లో 26 మందిని బలి తీసుకోవటంతో ప్రతీకారంగా, 9 ఉగ్రవాద స్థావరాలను పాకిస్తాన్ సైన్య మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. వీరులైన భారత సైనికులు ప్రపంచం నివ్వెరపోయెలా, నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకుని, దాదాపు వంద మంది ఉగ్రవాదులను అంతం చేసినట్లూ, 11 వైమానిక స్థావరాలను అసాధారణ రీతిలో నాశనం చేసినట్లు మంత్రి చెప్పారు. రక్షణ రంగంలో మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచినట్లు చెబుతూ, రక్షణ రంగంలో గత పదేళ్ళుగా చేపట్టిన చర్యల ఫలితాలు నేడు ప్రపంచం చూస్తోందనీ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 35 శాతం రక్షణ రంగ సరఫరాలు దేశీయంగానే తయారవుతున్నాయని మంత్రి చెప్పారు. సైనిక పాటవాన్ని అభినందించేందుకు సైనికులకు సంఘీభావం ప్రకిటించేందుకు చేపట్టిన రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న తిరంగా యాత్ర లో పాల్గొనాల్సిందిగా మంత్రి కోరారు. ప్రజా ప్రతినిధులందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలాని ఆయన కోరారు. రక్షణ సలహాదారు సతీష్ రెడ్డి, మాజీ డీజేపీ అరవింద కుమార్, ప్రముఖులు రాజేంద్ర ప్రసాద్, జయప్రద, మంగ్లీ, వందేమాతరం శ్రీనివాస్, కేంద్ర మంత్రులు శ్రీనివాస్ వర్మ, బండి సంజయ్ కుమార్ సహా పాలువురు ప్రముఖులు పాల్గోనున్నారు.

# ఫైళ్ల క్లియరెన్స్ కు మంత్రులు డబ్బు తీసుకుంటారు

మాట్లాడుతూ, "నేను అటవీశాఖ మంత్రిగా ఉన్నందున, కొన్ని కంపెనీలు ఫైళ్ల క్లియరెన్స్ కోసం నా వద్దకు వస్తుంటాయి. సాధారణంగా మంత్రులు ఇలాంటి ఫైళ్లను క్లియర్ చేయడానికి డబ్బులు తీసుకుంటారు. కానీ నేను మాత్రం ఒక్క నయాపైసా కూడా ఇవ్వొద్దని, దానికి బదులుగా పాఠశాల నిర్మాణం వంటి సామాజిక సేవ చేయాలని వారికి చెబుతున్నాను" అని వ్యాఖ్యానించారు. ఒక కంపెనీ ఫైల్ ఆమోదం కోసం తనను సంప్రదించినప్పుడు, ఆ కంపెనీకి కాలేజీ భవనం నిర్మించాలని సూచించినట్లు మంత్రి తెలిపారు. ఆ కంపెనీ రూ.4.5 కోట్ల వ్యయంతో భవన నిర్మాణానికి ముందుకు వచ్చిందని, ఇది తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆమె పేర్కొన్నారు. అయితే, మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యర్థులకు అస్త్రంగా మారాయి. ఇది ప్రభుత్వంలో అవినీతికి నిదర్శనమంటూ వారు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలను కొందరు పూర్తిగా వక్రీకరించారని ఆమె ఆరోపించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు ఏ పని చేయాలన్నా డబ్బులు తీసుకునేవారని నేను అన్నాను. ఆ ప్రభుత్వ మంత్రుల పనితీరును ఉద్దేశించే నేను ఆ వ్యాఖ్యలు చేశాను" అని సురేఖ స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదని, ఈ అంశంపై త్వరలో వీడియో ద్వారా మరిన్ని వివరాలు వెల్లడిస్తానని ఆమె తెలిపారు. కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో నటులు నాగచైతన్య, సమంత విడాకుల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నిందిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. ఈ విషయంలో నటుడు నాగార్జున, కేటీఆర్ వేర్వేరుగా ఆమెపై పరువునష్టం దావాలు కూడా దాఖలు చేశారు.

# ఇల్లు లేని నిరుపేదలకు గుడ్ న్యూస్

శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, ఆపై ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం అనుసరించి రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

### ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు సులభం.. పారదర్శకం

'ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుంది అని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 'భూభారతి కార్యక్రమం ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారం వేగవంతంగా జరగడమే కాకుండా, రైతులకు నమ్మకమైన భూ సమాచారం అందుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వాస్తవిక డేటాతో భూ పత్రాలను సమర్పించడం వల్ల భవిష్యత్తులో హక్కులపై ఆందోళనలు తలెత్తవని స్పష్టం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా భూ సమస్యలను అ పరిష్కృతంగా ఉంచుతే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

### - రైతుకు భూ భారతి చట్టం ద్వారా రక్షణ

భూ యజమానుల భూ కమతాలకు మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 'ఆరువేల మంది లైసెన్సు కలిగి ఉన్న సర్వేయర్లను అధికారికంగా నియమిస్తున్నామని చెప్పారు. దీంతో భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. అలాగే త్వరలోనే గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని స్పష్టం చేశారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం ద్వారా రక్షణ ఏర్పడుతుందని చెప్పుకొచ్చారు. పట్టా లేని భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పుకొచ్చారు.

### - ఇందిరమ్మ ఇండ్లపై ఆందోళన వద్దు

'అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తొలి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. మొదటి విడతగా ప్రతీ నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని మరో నాలుగు విడతల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఈపి ఆపరేటర్ల పదోన్నతుల లేఖలు అందజేయాలి

- ఇతర గ్రేడ్ ల ఖాళీలు భర్తీ కి చర్యలు చేపట్టాలి .
- ఎస్. డి. నాజర్ పాషా.
- ఏరియా ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతి



**మణుగూరు :** ఈపి ఆపరేటర్ల పదోన్నతుల లేఖలు అందజేయాలనీ ఇతర గ్రేడ్ ల ఖాళీలు వెంటనే భర్తీ చేయాలనీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నాడు మణుగూరు ఏరియా ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ పీ ఆపరేటర్స్ మణుగూరు ఏరియా సమన్వయకర్త ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు కొత్తగూడెం సత్తుపల్లి ఇల్లందు ఓసి గనులలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్స్ స్పెషల్ గ్రేడ్ ,ఏ గ్రేడ్, బి గ్రేడ్ ఖాళీల భర్తీ కోసం మార్చి రెండు నుంచి ఐదు వరకు నాలుగు రోజులపాటు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మణుగూరులో అర్హత పరీక్షల నిర్వహించి పరీక్ష ఫలితాలు వెల్లడించారనీ ఇందుకు ఏరియా యాజమాన్యానికి ఆపరేటర్ తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సకాలంలో పదోన్నతుల లేఖలు అందజేస్తే ఆపరేటర్లు చాలా సంతోషిస్తారనీ అలాగే రెండు సంవత్సరాలు "డి" గ్రేడ్ లో పనిచేసిన ఆపరేటర్లకు "సి"గ్రేడ్ ఖాళీల భర్తీకి తగు చర్యలు చేపట్టవలసిందిగా మణుగూరు ఏరియా ఈ పీ ఆపరేటర్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, వీటితోపాటు ఇటీవల గ్రేడ్ టెస్ట్ పూర్తి చేసుకున్న నూట నలభై ఐదు బ్యాచ్ ఆపరేటర్లకు డి గ్రేడ్ పదోన్నతుల లేఖలు అందజేయాలని నూట నలభై నాలుగు బ్యాచ్ ఆపరేటర్లలో డిస్ క్వాలిఫైడ్ అయిన ఐదుగురికి న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు దరిశా రమేష్, సిహెచ్ అనిల్, ఎన్ సంతోష్, జి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆత్మనిర్భర్ భారత్ సైనిక శక్తి

భారత సైన్యం ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఖచ్చితమైన దాడులతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ఆపరేషన్ భారత్ యొక్క రక్షణ విధానంలో కొత్త సిద్ధాంతానికి నాంది పలికిందని అమెరికా యుద్ధ నిపుణుడు జాన్ స్పెన్సర్ అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భారత్ యొక్క సార్వభౌమాధికారం, సైనిక సామర్థ్యం, మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన సంకల్పాన్ని ప్రపంచానికి చాటింది.ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం అత్యాధునిక దేశీయ ఆయుధాలను ఉపయోగించి, పాకిస్థాన్‌లోని నాలుగు ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని కచ్చితమైన దాడులు జరిపింది. ఈ దాడులు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా నిర్వహించబడ్డాయి, దీనిలో 26 మంది పౌరులు మరణించారు. శాటిలైట్ చిత్రాల ద్వారా దాడుల విజయాన్ని భారత సైన్యం ప్రపంచానికి చాటింది, దీనిలో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు నిర్ధారణ అయింది. ఈ ఆపరేషన్‌లో భారత్ యొక్క సైబర్ యుద్ధ సామర్థ్యం మరియు డ్రోన్ దాడులను తిప్పికొట్టే సాంకేతికత కూడా కీలక పాత్ర పోషించాయి.మొడరన్ వార్ ఇన్‌స్టిట్యూట్‌లో అర్బన్ వార్‌ఫేర్ స్టడీస్ చైర్‌గా ఉన్న జాన్ స్పెన్సర్, ఆపరేషన్ సిందూర్‌ను భారత్ యొక్క రణనీతి సంయమనం మరియు దృఢత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కొత్త రెడ్‌లైన్‌లను గీసి, వాటిని కఠినంగా అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి, దానికి తగిన ప్రతీకార చర్యలు తీసుకునే భారత్ యొక్క విధానం ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక, ఈ ఆపరేషన్‌లో భారత్ ఏ దేశం యొక్క దౌత్య సాయం కోరకుండా, తన సార్వభౌమాధికారాన్ని స్వయంగా కాపాడుకుందని స్పెన్సర్ గుర్తించారు.ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం ఫలితాలు స్పష్టంగా కనిపించాయి. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ రూపొందించిన అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్‌లు, సైబర్ యుద్ధ సాంకేతికతలు ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా పనిచేశాయి. ఆఖీఆూ మాజీ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్ యొక్క స్వదేశీ సాంకేతికతలో పరిపక్వతను చాటింది. పాకిస్థాన్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టిన భారత సైన్యం, రక్షణ రంగంలో రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌తో మరింత బలోపేతం కానుంది.ఆపరేషన్ సిందూర్ గురించి భారత్ 70 దేశాల దౌత్యాధికారులకు వివరించింది, దీనిలో రక్షణ నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా కీలక పాత్ర పోషించారు. ఈ బ్రీఫింగ్ ద్వారా భారత్ తన రక్షణ విధానాన్ని మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యలను ప్రపంచ దేశాలకు స్పష్టం చేసింది. ఈ చర్య భారత్ యొక్క రణనీతి స్వయంప్రతిపత్తిని మరియు అంతర్జాతీయ సమాజంలో దాని స్థానాన్ని బలోపేతం చేసింది.ఈ ఆపరేషన్ ఫలితంగా పాకిస్థాన్ ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసింది. మూడు రోజుల్లో సుమారు 80 వేల కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా. పాకిస్థాన్ వైమానిక దళాలు, విమానాశ్రయాల మూసివేత, మరియు సైనిక సమీకరణ ఖర్చులు దాని ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. రాజకీయంగా కూడా, పాకిస్థాన్ సైనిక మేధావి జనరల్ అసిం మునీర్ అరెస్టు పుకార్లు మరియు అంతర్గత అస్థిరత దాని సవాళ్లను మరింత తీవ్రతరం చేశాయి.ఆపరేషన్ సిందూర్ భారత్ యొక్క రక్షణ సామర్థ్యం, స్వయంప్రతిపత్తి, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన వైఖరిని ప్రపంచానికి చాటింది. జాన్ స్పెన్సర్ విశ్లేషణ ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్‌లో కొత్త రక్షణ సిద్ధాంతానికి బీజం వేసింది, ఇది భవిష్యత్తులో ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి నిర్ణయాత్మకంగా స్పందించేలా చేస్తుంది. ఈ చర్య భారత్ యొక్క సైనిక, దౌత్య, ఆర్థిక శక్తిని ప్రపంచ రాజకీయ వేదికపై మరింత బలోపేతం చేసింది. భారతదేశ వాయు రక్షణ వ్యవస్థ వివిధ వాయు రక్షణ వ్యవస్థల సంక్లిష్ట కలయిక.. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్, రష్యా ూ-400 ఇందులో ఒక భాగం మాత్రమే. భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు భారతదేశం అభేద్యమైన రక్షణ కోటను నిర్మించడంలో సహాయపడ్డాయి.ద

భారతదేశంలో డ్రోన్ పరిశ్రమ గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. ఆపరేషన్ సింధురలో భారతదేశ డ్రోన్ల సామర్థ్యాలు నిరూపించబడ్డాయి. బెంగళూరుకు చెందిన ఆల్ఫా డిజైన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, పరాస్ డిఫెన్స్, ఐజీ డ్రోన్స్ మొదలైన కంపెనీలు డ్రోన్ తయారీలో ప్రావీణ్యం కలిగి ఉన్నాయి.550 కి పైగా డ్రోన్ కంపెనీలు ఉన్నాయి. 5,500 కంటే ఎక్కువ మంది డ్రోన్ పైలట్లు ఉన్నారు. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.2024-25లో భారత రక్షణ రంగం రికార్డు స్థాయిలో రూ.24,000 కోట్ల ఎగుమతి చేసింది.

ఇప్పటివరకు ఇదే అత్యధిక ఎగుమతి. 2029 నాటికి ఎగుమతులను రెట్టింపు చేయడమే లక్ష్యం. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ ఎగుమతిదారుగా అవతరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.భారతీయ కంపెనీలు ధనుష్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, యంఌూ, బాటిల్ ట్యాంక్ అర్జున్, లైట్ స్పెషలిస్ట్ వెహికల్, హై మొబిలిటీ వెహికల్, ఒఅం తేజస్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్, ఆకాష్ మిస్సైల్ సిస్టమ్, వెపన్ లొకేటింగ్ రాడార్, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో వంటి వివిధ రకాల ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రభుత్వం పరిశోధన-అభివృద్ధి (ఖీడఆ)లో భారీ పెట్టుబడి పెట్టడం, రక్షణ రంగంలోకి ప్రైవేట్ రంగాన్ని బహిరంగంగా ఆహ్వానించడం వల్ల ఈ ఫలితం లభించింది.

# మనసారా నవ్వండి..

## – బీపీని అదుపులో ఉంచుకోండి

### – నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )




ప్రతి సంవత్సరం, రోగులలో హైపర్‌టెన్షన్ పరిస్థితి గురించి అవగాహన కల్పించడానికి మే 17న ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హైపర్‌టెన్షన్ ఇప్పుడు సాధారణ సమస్యగా మారినప్పటికీ, రోగులలో ఈ వ్యాధి గురించి అవగాహన చాలా తక్కువగా ఉంది. హైపర్‌టెన్షన్ అనేది ధమనుల గోడలపై రక్తం యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉండే పరిస్థితి. హైపర్‌టెన్షన్‌ను సాధారణంగా 140/90 స్థాయి కంటే ఎక్కువగా ఉన్న రక్తపోటు స్థాయిలుగా అర్థం చేసుకుంటారు మరియు స్థాయి 180/120 అయితే అది తీవ్రంగా పరిగణించబడుతుంది. సాధారణంగా, హైపర్‌టెన్షన్ లేదా అధిక రక్తపోటు ఎటువంటి లక్షణాలను కలిగి ఉండవు కానీ చాలా కాలం పాటు చికిత్స చేయకుండా వదిలేస్తే, ఇది వాస్తవానికి గుండె పరిస్థితులు మరియు స్ట్రోక్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. అధిక రక్తపోటు అనేది చాలా మంది సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న ఒక సాధారణ సమస్య, అయినప్పటికీ, పెరుగుతున్న పని ఒత్తిడి మరియు నిశ్చల జీవనశైలితో, చాలా మంది యువకులు కూడా రక్తపోటుకు గురవుతారు. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ ద్వారా 2005లో ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ఉనికిలోకి వచ్చింది. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ అనేది 85 జాతీయ హైపర్‌టెన్షన్ సొసైటీల గొడుగు సంస్థ. అప్పటి నుంచి మే 17ని ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రతి సంవత్సరం, ప్రపంచ హైపర్‌టెన్షన్ డేని విభిన్న థీమ్‌తో జరుపుకుంటారు మరియు కోవిడ్ మహమ్మారిలో రక్తపోటు గురించి రోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం మాత్రమే పెరిగింది. ఈ వార్షిక ఆచారం ద్వారా, వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ తీవ్రమైన పరిణామాలను నివారించడానికి రక్తపోటు యొక్క ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతపై వెలుగునిస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు స్థాయిలు మెయింటైన్ అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం వ్యాధులను దూరంగా ఉంచడంలో చాలా దూరంగా ఉంటుంది. ప్రజలు తమ హైపర్‌టెన్షన్ మందులను సాధారణ స్థాయికి చేరుకున్న తర్వాత వారి స్వంతంగా ఆపకూడదని గమనించడం అత్యవసరం. ఇది రోగుల పరిస్థితిని మరింత దిగజార్చుతుంది మరియు తప్పనిసరిగా వైద్యుడిని

# నేడు ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 17న నిర్వహించబడుతుంది. సాంకేతికత (టెక్నాలజీ) ద్వారా వచ్చే అవకాశాలపై అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.టెలి కమ్యూనికేషన్ దినోత్సం: మొదటిసారిగా మే 17, 1968లో ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం జరుపుకున్నారు. మే 17న అంతర్జాతీయ టెలిగ్రాఫ్ యూనియన్ స్థాపించారు. అలాగే మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ పై 1865 మే 17న పారిస్‌లో సంతకం చేశారు. అందువల్ల మే 17ను ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవంగా ప్రకటించారు.సమాచార సొసైటీ దినోత్సవం: 2005లో ట్యూనిస్‌లోని ఇన్ఫర్మేషన్ సొసైటీపై ప్రపంచ శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ సమాచార సొసైటీ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య తీర్మానం ద్వారా ప్రకటించబడింది.2006, నవంబరులో టర్కీలోని అంటాల్యాలో జరిగిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ప్లీనిపోటెన్షియరీ కాన్ఫరెన్స్ లో ఈ రెండింటిని కలిపి ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించబడింది.సుదూర ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గించేలా కమ్యూనికేషన్‌ని వ్యాప్తి చేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. మన జీవితంలో కమ్యూనికేషన్ ఎంత కీలకమైనదో అవగాహన పెంచడం, ఈ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం వంటివి ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యాలు.




# ఆ ఇద్దరి మధ్య చిచ్చు రేపిన ఉపాధి హామీ పథకం పనులు

### – అడ కత్తెరలో పాక చెక్కలా అధికార యంత్రాంగం

**నల్గొండ** నల్గొండ జిల్లాలో ఇద్దరు కీలక నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఒకరు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటే, మరొకరు రాష్ట్ర క్యాబినెట్లో కీలక మంత్రిగా కొనసాగుతున్నారు. వీరి మధ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చిచ్చు రేపాయి. ఇన్నాళ్లు చాప కింద నీరులా కొనసాగిన ప్రోటోకాల్ పంచాయితీ, ఇప్పుడు ఉపాధి హామీ పనుల వ్యవహారంతో ఒక్కసారిగా భగ్గుమంది. జిల్లా సీనియర్ నేత తన అనుచరులకు పనులు ఇప్పించుకోవడం మంత్రికి ఆగ్రహం తెప్పించింది.

దీంతో జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు అడకత్తెరలో పోకచెక్కలా మారారు.నల్గొండ జిల్లా రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గుత్తా సుఖేందర్ రెడ్డి పలుమార్లు ఎంపీగా, ఎమ్మెల్సీగా, ప్రస్తుతం శాసన మండలి చైర్మన్గా వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేసి, 2019లో భువనగిరి ఎంపీగా గెలిచి, తిరిగి 2023లో నల్గొండ ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం రేవంత్ ప్రభుత్వంలో కీలక శాఖల మంత్రిగా కొనసాగుతున్నారు. మూడు దశాబ్దాలుగా నల్గొండ జిల్లాలో వీరిద్దరి మధ్య విభేదాలు నివురుగప్పిన నిప్పులా కొనసాగుతూనే ఉన్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం పనుల విషయంలో నల్గొండ నేతలు పంతాలకు పోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ నియోజకవర్గంలో మాస్ లీడర్గా ఉన్నారు. 2023 ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి, ఆయన వర్గం కాంగ్రెస్ పార్టీలో చేరి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మద్దతు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో అమిత్ రెడ్డికి డైరీ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ నాయకులు, కార్యకర్తలను మంత్రి కోమటిరెడ్డి పట్టించుకోవడం లేదని గుత్తా వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు, నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనుల ప్రొసీడింగ్స్ రద్దు అంశం వారి మధ్య మరింత చిచ్చు రేపింది. ఎమ్మెల్సీగా, శాసన మండలి చైర్మన్గా నల్గొండ జిల్లాలో ఏ నియోజకవర్గంలోనైనా పనులను ప్రతిపాదించే హక్కు తనకు ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి వాదిస్తున్నారు.

అయితే, తనకు కనీస సమాచారం లేకుండా ప్రతిపాదనలు ఎలా ఆమోదిస్తారని మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుచరుల కోసం కోట్ల రూపాయల అంచనాలతో ఉపాధి హామీ నిధులతో పనులను ప్రతిపాదించారు గుత్తా. నల్గొండ నియోజకవర్గంలో కోటి 50 లక్షలు, నకిరేకల్ నియోజకవర్గంలో 70 లక్షలు, నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో 80 లక్షల పనులకు జిల్లా కలెక్టర్ త్రిపాఠి ద్వారా జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రతిపాదనలు పంపగా, ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. తర్వాత మంత్రి తుమ్మల ఆదేశాలతో కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

దీంతో ఆగ్రహించిన మంత్రి కోమటిరెడ్డి కలెక్టర్ పై సీరియస్ అయ్యారు. మంత్రి ఆదేశాలతో ఆ మూడు కోట్ల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. తన ప్రతిపాదనలు రద్దు చేయడాన్ని సీరియస్గా తీసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీ సెక్రటరీతో జిల్లా కలెక్టర్ త్రిపాఠికి నోటీసులు జారీ చేయించారు.

దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ను ఆదేశించారు. దీంతో అలర్ట్ అయిన మంత్రి కోమటిరెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అయ్యారు. చివరకు తుమ్మల నాగేశ్వరరావు గుత్తాను ఒప్పించి శాంతింపచేసే బాధ్యత తీసుకున్నారు. అయితే, జిల్లా కలెక్టర్ తన ఛాంబర్కు వచ్చి వివరణ ఇవ్వాలని గుత్తా పట్టుబట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమీక్ష సమావేశానికి హాజరైన కలెక్టర్, తర్వాత గుత్తా ఛాంబర్కు వెళ్లి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

ఉపాధి హామీ పనుల వివాదంతో నల్గొండలో గుత్తా సుఖేందర్ రెడ్డి వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగా రాజకీయాలు మరింత వేడెక్కాయి. వీరిద్దరి జోక్యంతో అధికారులు కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అక్కడి అధికార యంత్రాంగం పనిచేస్తోంది."ఈ ఉపాధి హామీ పనుల రగడ ఇంతటితో ఆగుతుందా? మరేదైనా పొలిటికల్ టర్న్ తీసుకుంటుందా వేచి చూడాల్సి ఉంది.

## మళ్లీ కోరలు చాస్తోన్న కరోనా మహమ్మారి

**న్యూ ఢిల్లీ** ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ కోరలు చాస్తోంది. ఆసియాలోని రెండు దేశాల్లో భారీగా కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఆరోగ్య శాఖ అధికారులు హై అలర్ట్ అయ్యారు.ఆసియా దేశాల్లో కరోనా కేసుల్లో భారీ పెరుగుదల నమోదైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్ , సింగపూర్ దేశాల్లో కేసులు గణనీయంగాపెరుగుతున్నట్లు వెల్లడించారు. హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి అధికంగా ఉందని స్థానిక అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల శాంపిల్స్‌లో అనేకం పాజిటివ్‌గా తేలాయని తెలిపారు. ఈ ఏడాది ఈ స్థాయిలో కరోనా పాజిటివ్‌గా తేలడం ఇదే తొలిసారని అన్నారు. మే 3తో ముగిసిన వారంలో 31 కొవిడ్ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది ఇదే గరిష్ఠ సంఖ్య అని కూడా తెలిపారు. రెండేళ్ల నాటి కొవిడ్ ఇన్ఫెక్షన్ దశతో పోలిస్తే కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పరీక్షల్లో వైరల్ లోడ్ పెరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు.అటు సింగపూర్ కూడా కొవిడ్ కేసుల పెరుగుదలతో అలర్ట్ అయింది. దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో కొవిడ్ కేసుల సంఖ్యపై సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ.. నివేదికను విడుదల చేసింది. మే 3వ తేదీ నాటికి అంచనా వేసిన కేసుల సంఖ్య కంటే 28 శాతం పెరిగి పాజిటివ్ కేసుల సంఖ్య 14,200కు చేరుకున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగినట్లు సమాచారం. థాయ్‌లాండ్, చైనా దేశాల్లోనూ కొవిడ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నట్లు తెలుస్తోంది.జనాభాలో తగ్గుతున్న ఇమ్యూనిటీ కారణంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఉండొచ్చని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు.

# “సిఇవో”డిఇఓ “తో ఎమ్మెల్యే భేటీ

**భూ బదలాయింపుకి అధికారులు సంహరించాలి**
**ఎమ్మెల్యే శ్రీ గణేష్**
**సివిల్ ఏవియేషన్ ల్యాండ్లలో ప్రజలు ఎక్కడెక్కడ ఉన్నారు**
**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారు,**
**అధికారులు తోడైతే ప్రజల కష్టాలు దూరమైన్నట్లే ఎమ్మెల్యే**

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న సివిల్ ఏవియేషన్ ల్యాండ్స్ పై భారీగా కసరత్తు మొదలైంది. స్థానిక ప్రజలు నా దేవుళ్ళు అంటూ వారి కష్టసుఖాలు చూసుకోవాల్సిన బాధ్యత నాదే అంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్. ఈ నేపథ్యంలో గతంలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి బోర్డు పరిధిలో నెలకొన్న జఠిలం సమస్య “ఆర్మీ, సివిల్ ఏవియేషన్ ల్యాండ్స్ లో ప్రజలు నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే కేవలం భూ బదలాయింపు కింద న్యాయం జరుగుతుందని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా సిఎం రేవంత్ రెడ్డి స్పందించిన విషయం విదితమే! ఇంతటితో ఆగకుండా ఎమ్మెల్యే పట్టు వదలని విక్రమార్కుడు లాగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దృష్టికి తీసుకెళ్లారు. ఇలా ప్రతి రోజూ ఈ అంశంపై ప్రముఖులను కలుస్తూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనే ఆలోచనతో దూకుడు పెంచారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్, డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ దినేష్ రెడ్డితో భేటీ అయ్యారు ఎమ్మెల్యే శ్రీ గణేష్. గంటపాటు చర్చించారు భూ బదలాయింపు విషయం పై ఆర తీస్తూ, ఈ ప్రక్రియ గతంలో ఏమైనా చేశారా. లేక ఇది మొదటి సారా అని తనకున్న అనుమానాలను నివృత్తంచేసుకున్నారు. కంటోన్మెంట్ పరిధిలోని డిఫెన్స్ సివిల్ ఏవియేషన్ లాండ్స్ లో నివాసం ఉంటున్న దాదాపు పదివేల కుటుంబాలకు పట్టాల మంజూరుకు సంబంధించి బోర్డు సీఈవో మధుకర్ నాయక్ డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ దినేష్ కుమార్ రెడ్డితో ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమావేశమై చర్చించడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం భూ బదలాయింపు విషయంలో సానుకూలంగా ఉందని బోర్డు పరిధిలో ఎంత విస్తీరణలో పేదల బస్తీలు ఉన్నాయి, మొత్తం ఎంత మంది ఉంటున్నారు అన్న వివరాలు సమర్పిస్తే రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకొని భూ బదలాయింపు ప్రక్రియను ముందుకు తీసుకువెళుతుందని అధికారులకి తెలియజేశారు. డిఫెన్స్ ,సివిల్ ఏవియేషన్ లాండ్స్ పేదలకు పట్టాల మంజూరు పట్ల ఎమ్మెల్యే శ్రీగణేష్ ఇటీవలే సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడంతో పాటు జిల్లా కలెక్టర్ తో కూడా చర్చలు జరిపారు. ఇప్పుడు





తాజాగా బోర్డు సిఈవో మరియు డిఈవో తో కూడా చర్చలు జరిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదన పట్ల వారు సానుకూలంగా స్పందించారని,దీంతో భూ బదలాయింపు ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. “భూ బదలాయింపు సాధ్యమేనా ? సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆర్మీకి చెందిన భూములు భూ బదలాయింపు చేయాలంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు. అదిగాక బోర్డు పరిధిలో ఆర్మీ భూముల్లో ప్రజలు సుమారు 50 ఎకరాల పై చిలుకు భూమిలో పేదలు ఇండ్లు కట్టుకున్నారు. గత ఐదు దశాబ్దాల నుంచి ప్రజలు స్థానిక అధికారులుతో నిత్యం పోరాడుతున్న న్యాయం జరగట్లేదు. స్థానికి ప్రజా ప్రతినిధులు రక్షణ మంత్రిత్వ శాఖకు వందల సంఖ్యలో లేఖలు రాసిన స్పందన కరువైంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో ఉన్నది, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన అందిస్తుంది. అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే కిర్తీ:శేషులు సాయన్న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సహాయ సహకారాలతో కేంద్రంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రిని కలిసిప్పటికి అడుగు ముందుకు పడలేదు. చేసేది ఏమి లేక బోయిన్ పల్లి విలేజ్ సర్వే నెంబర్:24,25లో నందమూరి నగర్ లో పేద ప్రజలకి పట్టాలు అందజేశారు. అలాగే బాపూజీ నగరంలో కూడా ప్రభుత్వం స్థలం కావడంతో అక్కడ కూడా పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కానీ అప్పటికి ఇప్పటికి తేడా ఏమిటి అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన అందిస్తుంది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రూలింగ్ చేస్తుంది. ఇక్కడి ప్రతిపాదనలు ఎవరు పంపుతారు. అసలు ఎవరు పంపాలి. దేశంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇరవై ఎనిమిది రాష్ట్రాలు ఉన్నాయి. దేశంలో వెన్ను ముక్క అయిన బొంబాయి రాష్ట్రంలోనే గత ఒకటిన్నర దశాబ్ద కాలంగా అక్కడ ప్రభుత్వం కేంద్రంతో నిత్యం లేఖలు రాసి,భేటిలు అవుతున్న కొలిక్కి రాని చర్చలు. అసలు ఏవిధంగా ప్రక్రియ మొదలు కావాలి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రక్షణ మంత్రిత్వ శాఖల భేటీతోఓం కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతే గానీ స్థానిక మంత్రులు,అధికారులతో ఎన్ని సార్లు సమావేశం అయినా లాభం లేదని మేధావులు పేర్కొన్నారు. అదిగాక ఉదాహరణకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆర్మీ భూముల్లో ప్రజలు సుమారు 50 ఎకరాల్లో ఉంటే రక్షణ మంత్రిత్వ శాఖ మార్కెట్ వ్యాల్యు పై భూ బదలాయింపు చేస్తుంది. అంటే “50”ఎకరాల భూమి బదులు వికారాబాద్ ఇతర ప్రాంతాల్లో వందల ఎకరాల భూమిని అడిగే అవకాశం లేకపోలేదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇంత పెద్ద ప్రక్రియ ఆచరణలో సాధ్యమేనా,ఒకవేళ సాధ్యమైతే స్థానిక ఎమ్మెల్యే ని ప్రజలు చిరస్మరణీయంగా వారి గుండెల్లో పెట్టుకుంటారు. చూద్దాం భవిష్యత్తు ప్రజల భవితను ఎలా చూపిస్తుందో!

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి : ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి**
**- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**
**- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

వేములవాడ, (ప్రశ్న న్యూస్) యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రుద్రంగి జి.పి. కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారులి రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి పాల్గొన్నారు.



## పరిశుభ్రత తోనే డెంగ్యూను అరికట్టవచ్చు

**- డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**
**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**రంగారెడ్డి** జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే గారితో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు.




## గంజాయి వద్దనందుకు దాడి

**హైదరాబాద్** అత్తాపూర్, సులేమాన్నగర్లో దారుణం చోటుచేసుకుంది. గంజాయిని తమ ఇంట్లో పెట్టుకోవడానికి నిరాకరించినందుకు అజ్జు అనే వ్యక్తి, ఓ యువకుడిపై దాడి చేసి తలపై తీవ్రంగాగాయపరిచాడు. అతడిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించిచికిత్సఅందిస్తున్నారు. ఈ ఘటన సులేమాన్నగర్ వాసులను తీవ్రఆందోళనకుగురిచేసింది.
స్థానికంగాయువత గంజాయి మత్తులో పడి చెడు మార్గంలో పయనిస్తున్నారని, వారిని ఈ వ్యసనం నుండి కాపాడాలని పోలీసులను వేడుకుంటున్నారు. ఈ దాడి పై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘట్కేసర్ గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గట్టు మైసమ్మ ఆలయంలో తాళాలు పగలగొట్టి హుండీ ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లో రెండు హుండీ లు పడేశారు , మొత్తం 6 హుండీలను దోచుకెళ్లారు. రెండు నెలలుగా ఆలయ ఆరు హుండీలు లెక్కించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళ దారుణ హత్య

**మేడ్చల్** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా హత్య చేసారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వల్లి గ్రామంలో వికారాబాద్ కు చెందిన లక్ష్మి (50) రేకుల రూంలో నివాసం వుంటోంది. స్థానికంగా రోజు వారి కూలీగా ఓ వైన్స్ లో పని చేస్తుంది. శుక్రవారం తెల్లవారుజామున రేకుల రూంలో నుండి పొగలు రావడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు సగం కాలిన మృతదేహ లభ్యం అయింది. దుండగులు అతికిరాతకంగా మహిళ గొంతు చెవులను కోసి హత్య చేసారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఐఎన్టియుసి

**- వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**

**కమాన్ పూర్** సింగరేణి సంస్థ అర్జీ 3 ఏరియా లో కార్మికుల కుటుంబసభ్యులు, పరిసర గ్రామంలోని యువత ఈనెల 18న గోదావరిఖనిలో సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనీ ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి కోరారు. సింగరేణి ప్రాంతంలో ఏడో తరగతి నుండి పిజీ వరకు చదివిన నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుం దన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయ త్నాలు చేయడం వ్యయ ప్రయా సలతో కూడుకుని, ఉంటోందని, ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, అయన పిలుపు నిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయో డేటా , పాస్ ఫోటోలు,ఆధార్ కార్డ్ , స్టడీ సర్టిఫికెట్స్ ఒక్కొక్కటి 5 జిరాక్స్ కాపీల చొప్పున తీసుకువెళ్లాలని, తెలిపారు.మరిన్ని వివరాలకు మల్లేష్ 9491144252, కృష్ణ మురళీ 9948377353 లను సంప్రదించాలని ఆయన కోరారు

## రైతు సమస్యలను గాలికి వదిలి సంబరాల్లో రాష్ట్ర మంత్రులు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి**



పెద్దపల్లి ప్రతినిధి : అకాలవర్షాలతో పంటలు నష్టపోయి అల్లాడుతున్న అన్నదాతను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రతినిధు లు, అధికార యంత్రాంగం సంబరాల్లో మునిగి తెలుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో రైతులపట్ల కాంగ్రెస్ నేత వ్యవహరించిన తీరును ఖండించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి, అసమర్థత కారణంగా అన్నదాతలు మళ్ళీ రోడ్లపైకి వచ్చారని ఆవేదన చెందారు. కొనుగోలు సెంటర్లలో దాన్యం నింపే సంచుల కొరత, టార్పాలిన్ కవర్ల కొరత, హమాలీల కొరత, తూకం యంత్రాల కొరత తదితర సమస్యలు జిల్లా కలెక్టరు పనితీరుకు అద్దం పడుతున్నాయని ఘాటుగా విమర్శించారు. మరోవైపు రైసుమిల్లర్లు సన్నవడ్ల కొనుగోలుపై వివక్ష చూపుతున్నారని, క్వింటాళు కు రూ.20 మేర కట్టింగ్ చేయడాన్ని తప్పుపట్టారు. మరోవైపు గ్రేడింగ్ పేరుతో అదనంగా డబ్బులు వసూలుచేయడం పట్ల సురేష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు.

**ఒకే సెంటరు..రెండుసార్లు ప్రారంభం..** రైతుల సమస్యలపై గళమెత్తాల్సిన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సెటిల్ మెంట్లకే పరిమితమయ్యారని సురేష్ రెడ్డి ఆరోపించారు. టీ హోటల్లు, పాన్ డబ్బాలు, గట్ల పంచాయతీలతో కాలం వెళ్ళదీస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒకే కొనుగోలు సెంటరును రెండుసార్లు ప్రారంభించి కొత్త చరిత్రను సృష్టించి అభాసుపాలయ్యాడని సురేష్ రెడ్డి సెటైర్లు వేశారు. పట్టణం అభివృద్ధి పనులు, బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల జాడే లేదన్నారు. అందాలపోటీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధుల తో సమీక్ష చేపట్టి, కొనుగోలు సెంటర్లలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి నగదును రైతుల ఖాతాల్లోకి జమచేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరుని, పెద్దపల్లి ఎమ్మెల్యే పనితీరుని, జిల్లా అధికారుల పనితీరుని ప్రజలు గమనిస్తున్నారన్న ఆయన సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కట్కూరి సత్యనారాయణ రెడ్డి, గాజె భాస్కర్ రెడ్డి, కొల్లూరి కుమార్, రేండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో జరిగే మహానాడును విజయవంతం చేస్తాం

**- కడప టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి**

బద్వేలు ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప జిల్లా పబ్బాపురం వద్ద జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి , కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కలిసి పరిశీలించారు.



ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించగా, ఆయా ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, కార్యక్రమం గౌరవంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ”మహానాడును ప్రజల ఆకాంక్షలకు, పార్టీ కార్యకర్తల ఉత్సాహానికి తగిన విధంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఏర్పాటును సమగ్రంగా పర్యవేక్షిస్తున్నాము. పార్టీలో ప్రతి కార్యకర్తకు గౌరవం ఉంటుంది, ప్రజల ఆకాంక్షలకు ముఖ్యమైన ప్రాధాన్యత ఇస్తాం,” అని రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి పశువు మృతి



మంథని( ప్రశ్న న్యూస్) విద్యుత్ ఘాతంతో పాడిపశువు మృతి చెందిన సంఘటన శుక్రవారం మంథని మండలం నాగెపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ యొక్క ఆవు ఎస్ ఎస్ 29 ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. పాడి ఆవు విలువ సుమారు రూ. 70 వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ వారు స్పందించి నష్టపరిహారం అందించాలని రైతు వేడుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పుట్టినరోజు సందర్భంగా అంబలి పంపిణీ.

**- వేసవిలో అంబలి అమృతంతో సమానం.**

**- అంబలి పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.**



మంథని ( ప్రశ్న న్యూస్)కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రంలో తన జన్మదినం సందర్భంగా శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ వేసవి తాపానికి చలవనిచ్చే అంబలి అందిస్తున్న చత్రపతి శివాజీ యువసేన సభ్యులందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. తనవంతు గా చత్రపతి శివాజీ యువసేన వారికి 5000 /- రూపాయల సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపల్లి సతీష్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ఆదివాసీ మహాగర్జన సభను జయప్రదం చేయండి

**పోస్టర్ ఆవిష్కరణ చేసిన తుడుందెబ్బ నాయకులు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) రేపు ఇల్లందు సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో జరుగనున్న ఆదివాసి మహాగర్జన సభకు ఆదివాసీలు భారీగా తరలివచ్చి సభను జయప్రదం చెయ్యాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు, ఏఈడబ్ల్యూసీఏ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బుగ్గ రామనాధం, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఈసాల కృష్ణయ్య, తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతు ఆదివాసీ హక్కులు, సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఎస్టీ జాబితా నుండి లంబాడిలను తొలగించాలనే ప్రధాన డిమాండ్ తో తమతో కలిసొచ్చే సంఘాలతో కలిసి ఇల్లందులో ఆదివాసీ మహాగర్జన ఏర్పాటు చేసినట్టు తెలిపారు. లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని ఆదివాసీ తెగల అస్తిత్వం , అభివృద్ధి కోసం రాజ్యాంగ హక్కుల గురించి ఆదివాసి మహాగర్జన సభలో జాతికి సంబంధించిన అన్ని సంఘాల నాయకులు మాట్లాడనున్నారని తెలియజేశారు. రేపటి ఇల్లందు మహగర్జన సభకు ఆదివాసీ గూడేలా నుండి వేలాదిగా తరలిరావాలని కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఇస్రో చైర్మన్



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్ ) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ కుటుంబ సభ్యులతో అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు స్వామివారు అమ్మవారు దర్శనం చేసుకున్నారు గురు దక్షిణామూర్తి కాడ వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు దేవస్థానం తరఫునుంచి దేవస్థానం వారు చైర్మన్ కి స్వామి అమ్మవారు చిత్రపటాన్ని అందజేసినారు వేద పండితులు వాళ్లని ఆశీర్వదం చేసినారు వారిని దేవస్థానం

## శ్రీకాళహస్తి లో సంకటహార చతుర్థి



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్ ) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు సంకటహార చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న అంజజి గణపతి కన్య మూల గణపతి సన్నిధానం వద్ద సంకటహార చతుర్థి హెూమాన్ని దేవస్థానం వేద పండితులు పౌరోహితులు అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి,దేవస్థానం సూపర్డెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం త్రివేణి సంగమం సాక్షిగా, ముఖ్యమంత్రి

# కండ్ల ముందే బగ్గుమన్న కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలు.

### శ్రీధర్ బాబు, గడ్డం వంశీ మధ్య బయటపడ్డ వర్గ పోరు.

**- పుష్కరాలకు వచ్చిన ముఖ్యమంత్రి చూస్తూనే ఉండిపోయినారా?**

**- ఇద్దరిని మందలించాడా ? అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఉండిపోయినారు.**

**- ఇలాంటివి జరిగితే కాంగ్రెస్ పార్టీకే పెద్ద నష్టం అని మేధావుల ఆలోచన.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో మంత్రి శ్రీధర్ బాబు అంటే చదువుకున్న గొప్పవ్యక్తి అని మాట మర్యాద తెలిసినవాడని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటాడని ప్రజలకు ఒక గొప్ప నమ్మకం. పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే విధంగా కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలు బయటపడినాయి. దీనికి కారణం ఏంది అని ప్రజలు రకరకాలుగా గుసగుసలుగా చర్చించుకుంటున్నారు. ఏ ప్రారంభోత్సవానికి, ఏ శంకుస్థాపనకు పిలవకుండా. శిలాఫలకంలో ఎంపి వంశీ పేరు పెట్టకపోవడం ఆయన అనుచరులు పెట్టిన ఫ్లెక్సీలను చింపివేయడం ప్రజల్లో చర్చనీయ అంశమైంది.ఎంపి వంశీని గెలిపించింది మంత్రి శ్రీధర్ బాబు అయినప్పటికీ ఆయనను ఆహ్వానించకపోవడం ఆంతర్యం ఏమిటని అది మంత్రికే చెల్లుబాటు అవుతుందా?. అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ముఖ్యమంత్రి ఉన్నాడని చూడకుండా కూడా పార్లమెంట్ సభ్యుని వర్గీయులు కాళేశ్వరంలో నినాదాలు చేస్తూ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ పార్టీపై విరుచుకుపడ్డారు. ఇదంతా ముఖ్యమంత్రి చూస్తూనే ఉన్నారు. ఇద్దరిని మందలించాడా? మరి మందలించలేదని?. ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు . ఇప్పటికైనా ఇలాంటి వర్గ భేదాలకు స్వస్తి పలికి ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇలాంటి వర్గ విభేదాలను ప్రోత్సహించడమేమిటని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. లేకుంటే ఇది ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి పెద్ద పెను ప్రమాదముగా మారి పార్టీ ఓటమికి దారి తీసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని మేధావులు, పార్టీ విశ్లేషకులు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఎలక్షన్ సమయంలో ఇద్దరు ఒకటిగా ఉండి వంశీ బాధ్యత నాదే అన్న మంత్రి శ్రీధర్ బాబు ఓటు వంశీ కి వేస్తే నాకు వేసినట్టే అని నా బాధ్యత మరింత మీరు గుర్తు చేసినట్టు అవుతుంది అన్న మంత్రి మాటలు ఇప్పుడు ఏమైనాయి అని ప్రజల రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పుడు ఏమైనట్టు ఎందుకు విభేదాలు వచ్చినట్టు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంపి వంశీ కూడా ముఖ్యమంత్రితోని మంచిగా ఉండి మిగతా ఎమ్మెల్యేలతోనీ సన్నిహితంగా ఉండి వీరు ఇద్దరు ఒకటిగా ఉండాలేక పోవడాన్ని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు ఇద్దరు ఒకటిగా ఉండి పెద్దపల్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రజలు నమ్మి ఓటు వేస్తే వీరిద్దరి మధ్యల ఇలాంటి వర్గ విభేదాలు ఏమిటని ప్రజలు నిరాశ వ్యక్తము చేస్తున్నారు. మంత్రి కార్యకర్తల బాగోగులనే పట్టించుకోవడం లేదు అనే అనుమానాలు కార్యకర్తల్లో రేకెత్తుతున్నాయి. నియోజకవర్గంలో ఉన్న సామాన్య ప్రజలను వాళ్ల కష్టసుఖాలను వాళ్ళ బాగోగులను పట్టించుకునే నాథుడే కరువైపోయారు. ఎవరైనా సామాన్య ప్రజలు మంత్రి వద్దకు వచ్చి ఏదైనా సమస్య చెప్పుకుందాం అంటే లీడర్లందరూ ఆయన చుట్టే గుంపులు గుంపులుగా ఉంటారు. మరి సామాన్య ప్రజల సమస్య తీరేది ఎప్పుడు వీరిని పట్టించుకునేది ఎవరు అని అని ప్రజలు నిరాశతో వెనుదిరిగి. వెళ్ళిపోతున్నారు. మీ మీద ఒక అపనమ్మకం ఏర్పడింది దాన్ని త్వరలో తుడిచి పెట్టాలంటే మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గంలో ఉండి కార్యకర్తలను పట్టించుకోని వారి సమస్యలను తెలుసుకొని వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఏడు ఎమ్మెల్యే నియోజకవర్గాలకు ఒకే ఒక పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీ ఉంటే అతని మీద ఇలాంటి వర్గ విభేదాలు ఏమిటని ప్రజలు మాట్లాడుకుంటున్నారు ఇద్దరు ఒకటిగా ఉంటేనే మంథని నియోజక వర్గం అభివృద్ధిలో భాగంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఇలానే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి చేయడంలో ఇద్దరు ముందుంటారని ఇలా చేరోకదారిలో ప్రయాణిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు ఎక్కడికక్కడ గుసగుసలుగా మాట్లాడుకుంటున్నారు. మరి మిగతా నియోజకవర్గంలో వంశీని పిలుస్తూ శిలాఫలకంలో ఆయన పేరును పెడుతూ అన్నిటికీ ఆహ్వానిస్తూ అభివృద్ధి భాగంలో ఆయన వంతు సహకారం ఎంతైనా ఉంటుందని ఎమ్మెల్యేలు గౌరవిస్తున్నారరూ ఇకనుండి అయినా ఇలాంటి రాజకీయాలను ప్రజల్లోకి రానీయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర అధినాయకత్వం జోక్యం చేసుకొని వీరిద్దరిని పిలిచి కూర్చుండబెట్టి మాట్లాడాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివి జరిగితే కాంగ్రెస్ పార్టీకే ఒక మాయని మచ్చలా తయారవుతుందని. కాంగ్రెస్ పార్టీ అంటే వర్గ విభేదాలకు నిలయమని. మేధావులు రాజకీయ విశ్లేషకులు సామాన్య ప్రజలు తదితరులు చర్చించుకుంటున్నారు.

## "విశాల్ జాగరణ్"ఆధ్యాత్మిక పండుగ :బి.ఎన్.శ్రీను




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో "మా వైష్ణో దేవి జాగరణ్ మండల్ వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనరల్ సెక్రటరీ బి.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల పదిహేడు తారీఖున"మా భగవతీ కా 21వ విశాల్ జాగరణ్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత సమాజంలో ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు భగవంతుని ఆరాధించే సమయం లేకుండా పోతుంది అన్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో శనివారం రాత్రి 8:31 నిమిషాలకు ప్రముఖ గాయకులు పాల్గొని పాటలతో మంత్రముగ్ధులను చేస్తారని ఈసదావకాశాన్ని భక్తులు వదులు కోవద్దన్నారు.ఈ కార్యక్రమానికి సుమారు 7 వేల మంది భక్తులు తరలివస్తారు.ఈ మా భగవతీ కా 21వ విశాల్ జాగరణ్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ పార్టనర్ ఆశిష్ అగర్వాల్, అధ్యక్షుడు కైలాస్ చంద్ అగర్వాల్, చీఫ్ సెక్రటరీ సంతోష్ జైన్,ట్రెజరర్ సందిప్ జోషి, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ అగర్వాల్, సెక్రటరీ రాజేష్ గోయల్, జనరల్ సెక్రటరీ బి.ఎన్.శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా తల్లి తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి: ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్

**-మైనర్లు వాహనాలు నడిపినా, మద్యం సేవించి వాహనం నడిపినా కఠిన చర్యలు తప్పవు : జగిత్యాల ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్**

**-డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 5 రోజుల జైలు శిక్ష విధించిన స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జి. కరుణాకర్**




జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్) జగిత్యాల స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జి. కరుణాకర్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 5 రోజుల జైలు శిక్ష విధించారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో దేవాండ్ల శ్రీధర్ , 27 సంవత్సరాల వయస్సు, భీమవరం, అను వ్యక్తి 482 %ఎమ్జి/100ఎమ్ఎల్% ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 5 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ సూచించారు. వేసవి కాలంలో సెలవుల్లో యువకులు మిత్రులతో కలిసి మత్తు పదార్థాలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా తల్లి తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తెలిపారు.

## జిల్లా గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా తోట రాజ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



వేములవాడ/సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్ అసోసియేషన్ ఎన్నికలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల అబ్జర్వర్ ఉదయ ప్రసాద్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్ స్వర్ణలత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్లు తోట రాజ్ కుమార్‌ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ, "నన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం ఆనందాన్ని కలిగిస్తోంది. నా మీద విశ్వాసం ఉంచిన ప్రతి ఫార్మసీ ఆఫీసర్‌కు కృతజ్ఞతలు. జిల్లాలోని ఫార్మసీ ఆఫీసర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫార్మసీ అధికారులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**- జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొంగులేటికి వినతి**

**- టీయూడబ్ల్యూజే ఐజేయు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లను, ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రానికి విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి టీయూడబ్ల్యూజే ఐజేయు రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి నూగూరి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, జర్నలిస్టులు ఒక వినతిపత్రం సమర్పించారు.ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లను జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకుగాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జి.ఓలు జారీ చేసి ...ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేశారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్న లిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.టియుడబ్ల్యూజే విన్నవించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు.



## ఓటీటీలోకి వచ్చేసిన ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’

టాలీవుడ్ నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారిణి చుట్టూ తిరుగుతుంది.

ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి యొక్క పెద్ద కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు. అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది. అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు. అదే రోజు అతని తండ్రి కేసు యొక్క తీర్పు వెలువడుతుంది. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుండి బయటకు వస్తూనే వైజయంతిని అవమానకరంగా మాట్లాడుతారు. అన్యాయం ముందు చట్టం మరియు న్యాయం ఓడిపోవడం అర్జున్ కళ్లారా చూస్తాడు. తన కళ్ల ముందే తల్లిని అవమానిస్తుంటే అతను తట్టుకోలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే ఒక హంతకుడిని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలోని 41 మందిని నరికి చంపుతాడు.ఐపీఎస్ కావాల్సిన కొడుకు తన కళ్ల ముందే హంతకుడిగా మారడం చూసిన వైజయంతి దిగ్భ్రాంతికి గురవుతుంది. గూండాగా మారిన కొడుకుతోనే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి వేరు చేసిన ఈ తల్లి కొడుకులు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి ఏమి సాధించాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలిన కథ.

## ‘రామాయణ’లో కాజల్ అగర్వాల్



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు.నితీష్ తివారి ‘రామాయణ’ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి.కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. ‘మగధీర’, ‘డార్లింగ్’, ‘బృందావనం’ వంటి తెలుగు చిత్రాలతో పాటు, ‘సింగం’, ‘స్పెషల్ 26’ వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ఇప్పుడు ‘రామాయణం’ వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు.నితీష్ తివారి ‘రామాయణం’ మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.

## ఆనంద్ దేవరకొండ కొత్త చిత్రం




ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. ఆదిత్యహాసన్ దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మిస్తున్నాయి. వైష్ణవి చైతన్య కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర కథానాయిక రష్మిక మందన్న క్లాప్‌నివ్వగా, శివాజీ కెమెరా స్విఛాన్ చేశారు. దర్శకుడు వెంకీ అట్లూరి స్క్రిప్ట్‌నందించారు. అందమైన ప్రేమకథా చిత్రమిదని, ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుందని, జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని మేకర్స్ తెలిపారు.‘90s’ వెబ్‌సిరీస్‌తో దర్శకుడు ఆదిత్య హాసన్ మంచి గుర్తింపును తెచ్చుకున్నాడు. ఆ కథకు కొనసాగింపుగానే తాజా సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని సమాచారం. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

## ఇది కదా ప్రభాస్ క్రేజ్ అంటే..

**- రీ రిలీజ్‌కి ముందే రికార్డులు క్రియేట్ చేస్తున్న వర్షం**



డార్లింగ్ ప్రభాస్ కెరీర్ మలుపు తిప్పిన చిత్రం వర్షం. దివంగత డైరెక్టర్ శోభన్ తెరకెక్కించిన ఈ సినిమా 2004లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. అప్పట్లో ఈ మూవీ ఓ రేంజ్ వసూళ్లు రాబట్టింది. అప్పటి వరకు ఫ్లాపులతో సతమతమవుతున్న ప్రభాస్‌కి ఈ చిత్రం చాలా పెద్ద సక్సెస్ అందించింది. అంతేకాదు బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ సునామి సృష్టించింది. చిత్రంలో ప్రభాస్ సరసన త్రిష నటించగా, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. ఈ సినిమాలోని పాటలు, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. రూ.8 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఆ సమయంలో రూ.32 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్‌ను రాబట్టి సూపర్ హిట్‌గా నిలిచింది. వర్షం చిత్రం విడుదలై దాదాపు 21 ఏళ్లు అవుతుంది. ఇప్పుడు ఈ సినిమాను మళ్లీ థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించారు. మే 23న ఈ సినిమాను 4%ఖ% వెర్షన్‌లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. గతంలోను ఈ చిత్రాన్ని రీరిలీజ్ చేశాడు.ఇది మూడోసారి రీరిలీజ్ కావడం విశేషం. విడుదలకు ముందే ఈ సినిమాకు మంచి స్పందన వస్తోంది. ఇప్పటికే 6,000 టికెట్లు అమ్ముడవ్వగా, కేవలం 15 షోలు మాత్రమే ప్రదర్శించనున్నట్లు సమాచారం. 4కే వెర్షన్ తో వెండితెరపైకి రానున్న ఈ చిత్రం ప్రేక్షకులకి మంచి మజా అందిస్తుందని అంటున్నారు. లవ్ స్టోరీ, కామెడీ, యాక్షన్ అన్ని అంశాలతో ఫుల్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమా టీవీలో వస్తే మిస్ కాకుండా చూసే వారు చాలా మందే ఉన్నారు. ఇటీవల వరుస సక్సెస్‌లతో ఫుల్ జోష్‌లో ఉన్న ప్రభాస్ ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీపై భారీ హైప్ నెలకొంది.

## భారతీయ సినిమా పితామహుడిగా?



ఇప్పటివరకూ మాస్ పాత్రలతో మెప్పించిన అగ్ర హీరో ఎన్టీఆర్.. తొలిసారి ఓ సమాంతర చిత్రంలో నటించనున్నట్టు తెలుస్తున్నది. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే పాత్రలో ఆయన కనిపించనున్నారట. ఈ వార్త బాలీవుడ్ మీడియాలో బలంగానే వినిపిస్తున్నది. రెండేళ్ల క్రితం అగ్ర దర్శకుడు రాజమౌళి.. తన సమర్పణలో ‘మేడ్ ఇన్ ఇండియా’ అనే బహు భాషా చిత్రం రూపొందనున్నదనీ, ఈ సినిమాను వరుణ్ గుప్తాతో కలిసి తన తనయుడు కార్తికేయ నిర్మిస్తారని, నితిన్ కక్కర్ దర్శకత్వం వహిస్తారని తెలిపారు. భారతీయ సినిమా గొప్పతనం ప్రపంచానికి తెలిసేలా రూపొందే ఈ సినిమాలో ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ సినిమా’ దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా కీలకంగా ఉంటుందట. ఆ పాత్రనే ఎన్టీఆర్ పోషించనున్నారట.ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రసారమవుతున్నాయి.

భారతీయ సినిమా పుట్టుక, ఎదిగిన తీరును ప్రపంచానికి చూపే సినిమా ఇదని, స్క్రిప్ట్ విని ఎన్టీఆర్ ఆశ్చర్యపోయారని, ఫాల్కే పాత్ర పోషించేందుకు ఆయన ఉత్సాహంగా ఉన్నారని, ఫైనల్ స్క్రిప్ట్ కూడా లాక్ అయ్యిందని బాలీవుడ్ మీడియా పేర్కొన్నది. ఇదే నిజమైతే ఎన్టీఆర్ కెరీర్‌లో ఇప్పటివరకూ నటించిన పాత్రలన్నింటిలో గొప్ప పాత్ర ఇదే అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## విడుదల తేదీ ప్రకటించిన పవన్ కళ్యాణ్ ‘హరిహర వీరమల్లు’

**ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాలలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ ‘హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.**

**లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని జున్ 12 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. జూన్ 12న పవన్ కళ్యాణ్ మాస్ విశ్వరుపం చూడడానికి సిద్ధంగా ఉండడంటూ చిత్రబృందం ప్రకటించింది.**

# అత్వెల్లి లో మహిళ ను దారుణంగా హత్య

**ముక్కు,చెవులు, గొంతు కోసి హతమార్చిండు**

**మృతురాలి ఒంటిపై నుంచి బంగారు గొలుసులు మాయం**

**కనికరం లేని కఠినత్ముడు**



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెలిపిన వివరాల ప్రకారం మహిళ దారుణ హత్యకు గురైంది. మేడ్చల్ పట్టణం అత్వెల్లి లోని సిసోలియా బాప్టిస్ట్ చర్చి ముందు ఉన్న ఇంట్లో లక్ష్మి అని 50 సంవత్సరాల మహిళ దారుణ హత్యకు గురైంది. విషయం తెలుసుకున్న డిసిపి కోటిరెడ్డి, ఏసిపి శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డిసిపి కోటిరెడ్డి సంఘటన వివరాలను మీడియాకు వివరించారు. లక్ష్మీ అనే 50 సంవత్సరాల మహిళ అత్వెల్లి లోని ఓ వైన్ షాప్ లో పనిచేస్తూ ఓ రూమ్ లో అద్దెకు ఉంటుంది. ఉదయం ఐదు గంటల ప్రాంతంలో రూమ్ లో నుండి పొగలు రావడంతో చుట్టుపక్కల వాళ్ళకు అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూడగా మంటలో కాలుతూ మహిళ మృతి చెంది ఉందని స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం ఇచ్చారని డిసిపి తెలిపారు. ఏసిపి శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని పరిశీలించారని పేర్కొన్నారు. క్లూస్ టీమ్ తో సమాచారాన్ని సేకరించారని పేర్కొన్నారు. మృతురాలికి తెలిసిన వారైనా లేక గుర్తుతెలియని వ్యక్తులైన వచ్చి మహిళను హత్య చేసి ఉంటారని పేర్కొన్నారు. ఇదే విధంగా మహిళపై ఉన్న బంగారాన్ని సైతం ఎత్తుకెళ్లి ఉంటారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. డీసీపీ వెంట ఏసిపి శంకర్ రెడ్డి, సిఐ సత్యనారాయణ ఉన్నారు.

## చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కోనరావుపేట మండలం, నిమ్మపల్లి,గొల్లపెల్లి గ్రామాలలో చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం శుక్రవారం నిర్వహించగా ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. వారి వెంట మండల అధ్యక్షుడు దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, చంద్రయ్య గౌడ్, దేవయ్య, కదిరే శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్, తిరుపతి యాదవ్, తిరుపతి, మహేందర్, గంగాధర్, ప్రవీణ్, కడారి శ్రీనివాస్, శివతేజ తదితరులు ఉన్నారు.

## కుటుంబ సమేతంగా తన మేన కోడలు వివాహానికి హాజరైన భాజపా నేత శ్రీధర్

**- సుప్రియ-రాము నవ దంపతులకు ఆశీర్వాదం- శుభాకాంక్షలు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ భాజపా అధ్యక్షులు డాక్టర్ రాపెల్లి శ్రీధర్ శుక్రవారం కుటుంబ సమేతంగా సిరిసిల్ల పట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో జరిగిన తన మేన కోడలు సుప్రియ-రాము వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వివాహ బంధం అనేది రెండు హృదయాలను, కుటుంబాలను కలిపే పవిత్రమైన సంబంధం. సుప్రియ-రాము నవ దంపతులు ఆనందంగా, ఐక్యంగా జీవించాలని,ఆకాంక్షించి, ఇలాంటి వేడుకలు మన సంప్రదాయాలను నిలిపే సంస్కార వేదికలు కూడా" అని అన్నారు.

## కార్మికుల హక్కులను హరించవద్దు

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్మిక భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల లేబర్ కార్డులు లాప్స్ కావడం, కొత్త కార్డులు జారీ కాకపోవడం, పాతవాటిని రెన్యూవల్ చేయకపోవడం వల్ల కార్మికులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందలేక తీవ్రంగా నష్టపోతున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు ప్రమాదాలలో రూ.10 లక్షలు, సహజ మృతి పరిస్థితిలో రూ.5 లక్షలు, డెలివరీ కోసం రూ.50 వేలు, వివాహానికి లక్ష రూపాయలు అందించాలన్న డిమాండ్లు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను వెంటనే క్లియర్ చేయాలని, ఆరోగ్య పరీక్షల పేరుతో సంక్షేమ నిధులను వృథా చేయడం ఆపాలని నేతలు డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన చెకప్‌ల రిపోర్టులను గుర్తించకుండా, మళ్ళీ చెకప్‌లకు అనుమతించడం అన్యాయమని వారు విమర్శించారు. అందుకే ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి, భౌతిక పద్ధతిలో సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్యక్షుడు అజ్జి వేణు, నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం



**- రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- పెద్దల చట్టం-ధరణి... పేదల (చుట్టం) చట్టం -భూ భారతి**

**- ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం**

**- తహశీల్దార్ నుంచి సిసిఎల్‌ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు**

**- రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పనులకు శంకుస్థాపనలు చేసి, భూ భారతి చట్టం పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, సీతక్క**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన "భూ భారతి చట్టం – 2025" పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రవాణా , బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి, మ్యాప్ పై సర్వే సంతకంతో కంప్యూటర్ లో అప్ లోడ్ చేస్తేనే రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. రాబోయే రోజులలో ప్రభుత్వం మరో వెయ్యి మంది సర్వేయర్లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారుల్ని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాలలో ఎటువంటి భూ సమస్య ఉన్న అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామని, పేదలకు భూములు పంచాలని ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు.ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా నాలుగు మండలాల పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన నాలుగు పైలెట్ గ్రామాల భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతులు వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. భూ హక్కుల ఉన్న రైతులకు న్యాయం జరిగేలా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపోతే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు. అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేందుకు సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని , ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం శ్యామల చేసే సీతారామ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికగా పూర్తి చేస్తున్నామని అన్నారు. రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి భూ సమస్యల రైతులు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు, భూమి భూ దార్ కార్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజలకు భూ హక్కుల పై భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములపై ఎటువంటి సమాచారం ఉన్న అధికారులకు తెలియజేయాలని, అక్రమార్కుల నుంచి వాటిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 2,3 రోజులలో వేములవాడ నుంచి ముంబై ప్రత్యేక ఏసీ బస్సు వేస్తామని మంత్రి తెలిపారు. రుద్రంగి బస్ స్టాండ్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,లి భూ పోరాటాల చరిత్ర కలిగిన రుద్రంగి మండల కేంద్రంలో జరుగుతున్న భూ భారతి అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సాగు చేసుకునే భూములకు పట్టాలు లేని కారణంగా గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన ధరణి చట్టం వల్ల చాలా ఇబ్బందులు వచ్చాయని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు.మహిళా సంఘాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, స్కూల్ యూనిఫాం దగ్గర నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు, రైస్ మిల్లుల ఏర్పాటు, ఇందిరా మహిళ క్యాంటీన్, వివిధ రకాల వ్యాపార యూనిట్ల స్థాపనకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,లి భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన తమ చేతిలో లేదని ఆనాడు పరిష్కరించ లేకపోయామని, ఏ సమస్య పరిష్కారం ఉన్న కోర్టుకు వెళ్లాలని కాలయాపన చేసేవారని, నేడు తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు భూ భారతి చట్టం ప్రవేశపెట్టి భూ సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

రుద్రంగి భీమారం మండలాల్లో రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, వేములవాడ నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని నిర్మించాలని మంత్రి దృష్టికి విప్ తీసుకెళ్లారు. వేములవాడ నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని కోరగా అదనంగా 1750 ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.మిడ్ మానేరు భూ నిర్వాసితులకు మన హయాంలో 4656 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటి జాగా లేని పేదలకు కూడా ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,వేములవాడ ఎమ్మెల్యే తో తనకు చాలా కాలం నుంచి సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సీఎం, మంత్రులు తోటే శాసనసభ్యులతో మిత్రుడిగా మెలుగుతూ వేములవాడ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నారని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.

మన సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి మండలం పైలట్ గా ఎంపిక చేసి రెవెన్యూ సరస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ అధికారి నేతృత్వంలో 3 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజల దగ్గరి నుంచి భూ సమస్యలపై ఇప్పటి వరకు 1027 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.

గతంలో ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారం స్పెషల్ డ్రైవ్ లో సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో మొదటి రెండు స్థానాలు నిలిచిందని, అదే విధంగా భూ భారతి పోర్టల్ నందు కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు కూడా నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.

అనంతరం రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులు నుండి స్వీకరిస్తున్న భూ సమస్యల దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రినీ కోరారు. రుద్రంగి గ్రామంలో మంజూరు చేసిన 243 ఇందిరమ్మ ఇండ్ల కు గాను ఈ రోజు 30 ఇండ్లనిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు చెలుకల తిరుపతి, రోండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, పంద్ర నారాయణ, ఎం వినోద్, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఇంచార్జి ఆర్డీవో రాధాబాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ వెంకట రమణయ్య, హౌసింగ్ పీడీ శంకర్, డీఆర్డీఓ శేషాద్రి, ఇందిరమ్మ ఇండ్ల మండల ప్రత్యేక అధికారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసిల్దార్ శ్రీ లత, ఎంపీడీఓ నటరాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల పర్యాటన

**-జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల సమావేశం**



జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్) జగిత్యాల పర్యాటనకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేయగ వారికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వాగతం పలికారు జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల సమావేశంలో రెవెన్యూ , హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనలల్ కలెక్టర్ బి ఎస్ లత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోప రాజుని కలిసిన రాజేష్ ఖన్నా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యాలయములో హౌసింగ్ సొసైటీస్ సందర్శన్ లో భాగంగా సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజును తెలంగాణ తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురుంచి అడిగి తెలుసుకున్నారు అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాష్ట సహకార శాఖచే రిజిస్టర్ కాబడిన హౌసింగ్ సొసైటీస్ లకు రాష్ట కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ గృహ నిర్మాణ సంక్షేమ పథకాలలో హౌసింగ్ సొసైటీస్ లోని నిరుపేద సభ్యులకు అవకాశం కల్పించి హౌసింగ్ సొసైటీస్ అభివృద్ధికి తోడ్పాటు అందిచే విధముగా కృషి చేస్తూ రాష్ట కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళుటకు తెలంగాణ రాష్టములోని హౌసింగ్ సొసైటీస్ అన్ని ఒకే వేదిక పైకి కలిసి రావాలన్నారు ఇంకా ఈ కార్యాక్రమంలో ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలక మండలి సభ్యుడు కమలాకర్ చార్య తదితరులు పాల్గొన్నారు

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు

- ఒక విద్యాసంస్థ అనుమతి పేరుతో ఎన్ని బ్రాంచ్ లు అయినా పెట్టుకోవచ్చా
- అనుమతులు లేకుండా ప్లే స్కూల్లో
- ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలు
- అనుమతులు లేని పాఠశాలల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గల్లీకో పాఠశాల పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. విద్యాశాఖ ఉన్నతాధికారుల అనుమతులు తీసుకోకుండా ఒక్క అనుమతి పేరు మీద వివిధ ప్రాంతాలలో బ్రాంచ్ లు ఏర్పాటుచేసి నడుపుతున్నారని, విద్యాశాఖ అధికారులకు విషయం తెలిసిన తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ప్రవేట్ పాఠశాలలు నెలకొల్పుతున్నారని విద్యాశాఖ అధికారులకు విషయం తెలిసిన చూసి చూడనట్టు వదిలేస్తున్నారన్న విమర్శలు వెలివెత్తుతున్నాయి. హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాండ్ ఎదురుగా దివ్య జ్యోతి స్కూల్ గత 30 సంవత్సరాల గా పాఠశాలను నడుపుతున్నారని, ఆ పాఠశాల పేరును మార్చి కొత్తగా ముద్ర పాఠశాల పేరుతో పాఠశాల అక్కడ ఏర్పాటు చేస్తున్నారని,ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా పాఠశాలను ఎలా ఏర్పాటు చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒక్క స్కూల్ అనుమతి తీసుకొని వివిధ ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బ్రాంచీలను ప్రారంభించి, ఒక్క పాఠశాల అనుమతితో నాలుగైదు పాఠశాలలు యదేచ్ఛగా నడుపుతున్నారని, ప్రభుత్వం నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలను నడపవచ్చా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యాశాఖ అధికారుల అవినీతి తో అక్రమంగా స్కూలు నిర్వహిస్తున్నారని స్థానికుల మండిపడుతున్నారు. వేసవి సెలవుల తర్వాత పాఠశాలలను తిరిగి ప్రారంభించే సమయంలో పాఠశాలల యజమానులు ఇష్టారాజ్యంగా పుస్తకాలను, స్కూల్ యూనిఫామ్,టై బెల్టులను, పాఠశాలలో కొనాలని తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హుకుం జారీ చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కారు సూచించిన విధంగా ఏ ప్రవేట్ పాఠశాలలో ఫీజులు తీసుకోవడం లేదని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఫీజులను వసూలు చేస్తున్న విద్యాసంస్థ ల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని,పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్లే స్కూల్ ల పేరుతో ఫీజులను ఇష్టారాజ్యంగా దండుకుంటున్నారని,ఎల్ కె జి, నర్సరీ, యూకేజీ పిల్లల పుస్తకాలకు పదివేల రూపాయలు వసూలు చేస్తున్నారని, ఫీజులు ఇష్టం వచ్చినట్టుగా వసూలు చేస్తున్నారని ప్లే స్కూల్ లకు ప్రభుత్వం అనుమతులు అవసరం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని వాటి పై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతూ పుట్టగొడుగుల వెలుస్తున్న ప్రైవేటు పాఠశాలల పై సి ఎం రేవంత్ రెడ్డి,విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా పాఠశాలలో ఫీజులు వసూల్ చేస్తున్న ,ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా పాఠశాలలను ఏర్పాటు చేసిన యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## పాకిస్థాన్ ఒక శాంతికాముక దేశం అట

**- ప్రధాని షెహబాజ్ ప్రవచనాలు**



**ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్ శాంతిని కోరుకునే దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసం తగిన రీతిలో బదులిచ్చే హక్కు తమకుందని ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శుక్రవారం స్పష్టం చేశారు. దేశ సైనిక దళాలకు కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించిన 'యౌమ్-ఎ-తషక్కర్' (కృతజ్ఞతా దినోత్సవం) సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో భారత్, పాకిస్థాన్ మధ్య నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో డ్రోన్లు, క్షిపణులతో దాడులు ప్రతిదాడులు జరిగిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మే 10న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే.'యౌమ్-ఎ-తషక్కర్' దినోత్సవం ఇస్లామాబాద్‌లో 31 తుపాకుల వందనంతో, ఇతర ప్రావిన్షియల్ రాజధానుల్లో 21 తుపాకుల వందనంతో ప్రారంభమైందని ప్రభుత్వ ఆధ్వర్యంలోని రేడియో పాకిస్థాన్ తెలిపింది.సాయుధ దళాలకు సంఘీభావం తెలుపుతూ దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీలు నిర్వహించారు. ఇస్లామాబాద్‌లోని ప్రధానమంత్రి నివాసంలో షెహబాజ్ షరీఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ సాయుధ దళాలు ఇటీవలి ఘర్షణల్లో సమర్థవంతంగా, దీటుగా స్పందించాయని, దేశ సైనిక చరిత్రలో అదొక సువర్ణాధ్యాయం అని ప్రశంసించారు.అనంతరం, ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇటీవల భారత దాడుల్లో మరణించిన స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ ఇంటికి వెళ్లారు. ఆయన వెంట రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, సమాచార శాఖ మంత్రి అత్తావుల్లా తరార్ కూడా ఉన్నారు. ఉస్మాన్ యూసఫ్ కుటుంబ సభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మృతిచెందిన అధికారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆ తర్వాత రావల్పిండిలోని కంబైన్డ్ మిలిటరీ ఆసుపత్రిని సందర్శించి, దాడుల్లో గాయపడిన సైనికులు, పౌరుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మాట్లాడుతూ, "పాకిస్థాన్ తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, కీలక జాతీయ ప్రయోజనాల విషయంలో ఎన్నటికీ రాజీపడదు" అని స్పష్టం చేశారు. మరోవైపు, ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా పాకిస్థాన్ చర్యలను సమర్థించుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖలో యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీతో జరిగిన సమావేశంలో దార్ మాట్లాడుతూ, భారత్ అకారణంగా రెచ్చగొట్టడం వల్లే పాకిస్థాన్ ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుని ప్రతిస్పందించిందని తెలిపారు. ఇరు దేశాల నేతలు దక్షిణాసియాలో ఇటీవలి ఉద్రిక్తతలు, భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై విస్తృతంగా చర్చించినట్లు విదేశాంగ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత పాకిస్థాన్ 'యౌమ్-ఎ-తషక్కర్'ను పాటించడం ఇది రెండోసారి. గత ఆదివారం కూడా సాయుధ దళాలకు మద్దతుగా దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

# నకిలీ కాగితాలు,జీవితాలు తలకిందలు

**- నకిలీ చిరాస్థుల పత్రాలు,జనన ధృవీకరణ పత్రాలు,కుల ధృవీకరణ పత్రాలు,రెవెన్యూ బాండ్ పేపర్లు చేస్తున్న ముఠా**






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారత దేశం దినాధినాభివృద్ధి చెందుతుంది.ఆధునిక పరిజ్ఞానంతో రూపొందించిన పలు రకాల పరికరాలు ఉపయోగంలోకి వచ్చాయి. అయితే కొందరు ఆధునిక పరికరాలను తప్పు పనులకు వాడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు.ప్రస్తుతం దేశంలో ఆర్టిఫీషియల్ ఇంటిలేజన్స్ తో అధికారులు అద్భుతమైన ఫలితాలను చెవి చూస్తున్నారు.ఈ నేపథ్యంలో కొంతమంది కేటుగాళ్లు వంకరగా ఆలోచిస్తూ వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు రాచకొండ పరిధిలో బట్టబయలు చేశారు ఎస్ఓటి పోలీసులు.అసలు ఏం జరిగింది అంటే రాచకొండి కమీషనర్ పరిధిలో భారీగా నకిలీ సర్టిఫికెట్లు , డాక్యుమెంట్లు విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు ఎస్ఓటి పోలీసులు. ఆరు మంది నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎస్ఓటి పోలీసులు. అయితే పరారీలో మాత్రం 7గురు నిందితులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మూఠ ప్రత్యేకత ఏమిటంటే నకిలీ చిరాస్థుల పత్రాలు,జనన ధృవీకరణ పత్రాలు,కుల ధృవీకరణ పత్రాలు,రెవెన్యూ బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నాము రాచకొండ ఎస్ఓటి పోలీసులు.అలాగే కాలం చెల్లిన స్టాంప్ పేపర్లు, రబ్బర్ స్టాంప్ లు,రెవెన్యూ అధికారుల నకిలీ సంతకాల తో బాండ్ పేపర్లు విక్రయాలు చెసిన ఘనులు ఈ మూఠ నాయకుల ప్రత్యేకత.అసలు వీరితో ఎక్కువగా టచ్ లో ఉండేవాళ్ళు "ల్యాండ్ మాఫియా మూఠ నాయకులు" నగరంలో ఎక్కడైనా ఆకాశాన్నంటే ధరతో భూమి ఉంది అంటే,రంగంలోకి ఈ నకిలీ భూ పత్రాలు సృష్టించి వాటితో ఎదుటి వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ స్థలాన్ని సొంతం చేసుకోవడం ఈ నకిలీ మూఠ ప్రత్యేకత. అలాగే కొంతమంది కేటుగాళ్లకు నకిలీ పత్రాలు సృష్టించే మూఠ అండదండలతో రెచ్చిపోతున్న రౌడిముకలు.వారు సృష్టించిన పత్రాలను భూ కబ్జాదారులకు,వివాదంలో ఉన్న భూమికి నకిలీ పత్రాలు సృష్టియించి మోసం చేస్తుంటారు.వీరి ఆగడాలు గత కొంత కాలంగా సరూర్ నగర్ లో 9 ఏళ్లుగా సాత్విక్ ఎంటర్ ప్రైజస్ పేరుతో నకిలీ పత్రాల ముద్రణ జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ నకిలీ మూఠ ప్రత్యేకత ఏమిటి అంటే ప్రతి నకిలీ పత్రానికి ఓ రెటు ఉంటుంది.నకిలీ దస్తావేజులపత్రాలను 5 వేలు నుండి 20 వేల వరకు అమ్మకాలు చేస్తున్నరూ ఈ కేటుగాళ్లు.వీరి వద్ద నుంచి సుమారు 280 నకిలీ సెల్ డీడ్ పత్రాలు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సాత్విక్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో నకిలీ పత్రాల తయారీకి పెద్ద ముఠానే నెలకొల్పిన్నట్లు విచారణలో తేలింది. ఈ ముఠా నాయకుడు భాను ప్రకాష్ (ఎ1),అతని భార్య సాగరిక (ఎ2)తో కలిసి గత 9 ఏళ్లుగా నకిలీ సేల్ డీడ్‌లు, జనన సర్టిఫికేట్లు,ఇతర ప్రభుత్వ పత్రాలు తయారు చేస్తున్నారని విచారణలో వెల్లడైంది.ఈ మూఠ స్పెషల్ ఎమిటంటే పాత స్టాంప్ పేపర్లను సేకరించి వాటిపై రాసినదాన్ని కెమికల్స్ తో తుడిచేసి కొత్తగా మళ్లీ ముద్రించడమే వీరి గొప్పతనం. అసలైన అధికారుల పేర్లతో నకిలీ రబ్బరు ముద్రలు తయారు చేసి,ఆ స్థానంలో ఫేక్ సంతకాలు చేస్తారు. వీళ్ల దగ్గరికి వచ్చే కస్టమర్లు ఎక్కువగా భూములపై ఫేక్ డాక్యుమెంట్లు కావాల్సిన వాళ్లు,లేదా బ్యాంక్ లోన్ కోసం నకిలీ పత్రాలు కావాలనుకునేవాళ్లు వస్తుంటారు.
సొంతంగా జనన సర్టిఫికేట్ తయారు చేయలేని వాళ్లకోసం మునిసిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సహాయంతో అసలైన జనన సర్టిఫికేట్లు సృష్టించడం వీరి ప్రత్యేకత.ఈ ముఠా బాగా ప్లాన్ చేసుకుని వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ, అసలైన పౌరులకు నష్టాన్ని కలిగించే విధంగా వ్యవహరిస్తుంది.ఈ కేసులో 6 మందిని అరెస్ట్ చేసి,7 మందిని పట్టుకోడానికి గాలింపు చెర్యలు చేపట్టామని ఇందులో 4గురు పరారీలో ఉన్నారు. ముఠాలో ఉన్న కొందరికి ముందు నుంచే ఫేక్ డాక్యుమెంట్ కేసుల్లో పాత నేరచరిత్ర ఉందని అధికారులు తెలిపారు.పోలీసులు 571 స్టాంప్ పేపర్లు,48 ఫేక్ జనన పత్రాలు,11 ఆదాయ సర్టిఫికేట్లు,కంప్యూటర్లు,నకిలీ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు.పాత స్టాంప్ పేపర్లు తెచ్చుకుని,వాటిని రీసైకిల్ చేసి,నకిలీగా మార్చడం ఈ ముఠా అరితేరిందని ఉన్నతాధికారుల విచారణలో వెల్లడైంది. ఇలాంటి నేరపూరితమైన చరిత్ర ఉన్న ఎవరినైనా ఉపేక్షించేది లేదంటూ పోలీసులు తేల్చిచెప్పారు.

# జగన్ చుట్టూ ఉచ్చు

**- ధనంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి అరెస్ట్**





అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ మద్యం కుంభకోణం కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఈ కేసులో ఆరోపణలు, విచారణను ఎదుర్కొంటోన్న మాజీ ఐఎఎస్ అధికారి కే ధనంజయ రెడ్డి, పీ కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. కృష్ణమోహన్ రెడ్డి- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓఎస్డీగా పని చేశారు. ఇప్పుడు వీరిద్దరూ అరెస్ట్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపినట్టయింది. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా చెబుతోన్న మద్యం కుంభకోణం కేసులో వీరిద్దరూ విచారణను ఎదుర్కొంటోన్నారు. ఈ కేసులో వీరిద్దరూ ఏ31, ఏ32గా ఉన్నారు.
దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం..ఇప్పటికే ప్రత్యేక విచారణ బృందాన్ని కూడా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గతంలో విజయసాయిరెడ్డి, వైఎస్ఆర్సీపీకి చెందిన కడప లోక్ సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి.. సిట్ విచారణకు హాజరయ్యారు కూడా. తమ వివరణలను ఇచ్చుకున్నారు. ఇదే కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప అరెస్ట్ అయ్యారు. ఇప్పుడు ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ కావడం చర్చనీయాంశమైంది. ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి మూడు రోజుల పాటు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిట్ విచారణకు హాజరయ్యారు. అదే సమయంలో ముందస్తు బెయిల్ పిటీషన్ కూడా దాఖలు చేసుకున్నారు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. వాళ్లు దాఖలు చేసుకున్న పిటీషన్ ను కొట్టివేసింది.
జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్ తో కూడిన ధర్మాసనం ఈ ముందస్తు బెయిల్ పిటీషన్ పై విచారణ చేపట్టింది. కృష్ణమోహన్ రెడ్డి, ధనంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప తరఫున సీనియర్ అడ్వొకేట్లు అభిషేక్ మను సింఘ్వి, వికాస్ సింగ్, సిద్ధార్థ్ దవే తమ వాదనలను వినిపించారు. ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వొకేట్లు ముకుల్ రోహత్గి, సిద్ధార్థ్ లూథ్రా వాదించారు. ఈ కేసును రాజకీయ కుట్రపూరితమైనదిగా అభివర్ణించారు. మద్యం కేసులో వీళ్ల ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లేవనీ అన్నారు. మద్యం కుంభకోణం కేసు కీలక దశలో ఉన్న సమయంలో ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడం వల్ల విచారణ పక్కదారి పట్టడానికి అవకాశం ఉంటుందని ముకుల్ రోహత్గి, సిద్ధార్థ్ లూథ్రా వాదించారు. తమ పలుకుబడిని ఉపయోగించి మద్యం కుంభకోణం సాక్ష్యాలను తారుమారు చేయడానికి అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు బెయిల్ ఇస్తే- దర్యాప్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తేల్చి చెప్పారు. ముందస్తు బెయిల్ ను మంజూరు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే కేసులో బాలాజీ గోవిందప్ప అరెస్ట్ అయిన విషయాన్ని జస్టిస్ జేబీ పార్దివాలా ధర్మాసనానికి వివరించారు. ప్రభుత్వం తరపున న్యాయవాదుల వాదనలతో జేబీ పార్దివాలా ధర్మాసనం ఏకీభవించింది. ముందస్తు బెయిల్ పిటీషన్ ను కొట్టివేసింది. ఈ పిటీషన్ కొట్టివేతకు గురైన గంటల వ్యవధిలోనే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేయడం దీని తీవ్రతకు అద్దం పడుతోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588